తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
25 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 51
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# ఢిల్లీలో దీక్షకు నేను సిద్ధమే



- కెసిఆర్ సిద్ధమా అని ప్రశనించిన సిఎం రేవంత్
- అసెంబ్లీలో తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం
- ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తా
- కెటిఆర్, హరీష్ రావుల ప్రశ్నకు సమాధానం
- కెసిఆర్‌ను ఏకి పారేసిన సిఎం రేవంత్

తరంగాలు హైదరాబాద్,
రాష్ట్రానికి నిధుల కోసం దిల్లీలో దీక్ష చేయాలని భారాస ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు చేసిన డిమాండ్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని రేవంత్ చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసమైనా కేసీఆర్ ముందుకు రావాలన్నారు. మీరే తారీఖు డిసైడ్ చేయండి దీక్షకు మేం సిద్ధం. -మిగతా 2 లో



## బడ్జెట్‌లో అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించడం అసాధ్యం

- గతంలో కాంగ్రెస్ కూడా బడ్జెట్ ప్రసంగంలో ఇలాగే చేసింది
- రాజ్యసభలో విపక్షాల విమర్శలపై నిర్మల కౌంటర్
- బడ్జెట్ తీరుపై విపక్షాల నిరసన

తరంగాలు-న్యూఢిల్లీ,
కేంద్ర బడ్జెట్ విపక్షాపూరితంగా ఉందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తిప్పికొట్టారు. విపక్షాలు 'దారుణమైన ఆరోపణలు' చేస్తున్నాయని విరుచుకుపడ్డారు. తమ రాష్ట్రాలకు నిధులు, పథకాలు మంజూరు చేయలేదంటూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని విపక్ష పార్టీలు ఉద్దేశపూర్వకంగా ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. వివక్ష చూపారంటూ కాంగ్రెస్ విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే చేసిన ఆరోపణలపై నిర్మలా సీతారామన్ రాజ్యసభలో బుధవారంనాడు మాట్లాడుతూ, విపక్షాలు మరీ ముఖ్యంగా మల్లికార్జున్ ఖర్గే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు. చాలా రాష్ట్రాలు పేర్లు మంత్రి ప్రస్తావించ లేదని, కేవలం రెండు రాష్ట్రాల -మిగతా 2 లో


## నేడు అసెంబ్లీలో బడ్జెట్ సమర్పణ



- బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి విక్రమార్క

హైదరాబాద్,
తెలంగాణ అసెంబ్లీలో ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. బుధవారం బడ్జెట్ అన్యాయాలపై చర్చించిన అనంతరం శాసనసభ నేటికి వాయిదా పడింది. మధ్యాహ్నం సభ తిరిగి ప్రారంభం కానుంది. మధ్యాహ్నం -మిగతా 2 లో

# కెసిఆర్ పోరాటం రామాయణమంత



- తెలంగాణ శాసించే స్థాయిలోనే ఉండాలి
- యాచిస్తే కేంద్రం పట్టించుకోదు
- అనేక సందర్భాల్లో కేంద్రంతో పోరాడం
- బడ్జెట్ విక్షపై జరిగిన చర్చలె కెటిఆర్

తరంగాలు-హైదరాబాద్,
కేంద్రంపై కేసీఆర్ ప్రభుత్వం చేసిన పోరాటం రాసుకుంటే రామాయణమంతా.. చెప్పుకుంటే భారతమంత అని కేటీఆర్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'దేశ అత్యున్నత సభ పార్లమెంట్. ఏపీ పునర్విభజన చట్టం ఏదైతో ఉన్నదో అందులో రెండురాష్ట్రాలకు హామీ ఇచ్చారు. అటు ఆంధ్రా, ఇటు తెలంగాణకు హామీలు ఇచ్చారు. 35పైగా హామీలు ఇచ్చారు. ఒక రాష్ట్రానికి చేయూతనిచ్చి.. మరో రాష్ట్రానికి మొండిచేయిచూపడం అన్యాయం. పక్కవారు బాగుపడితే సంతోషపడుతాం. ఆంధ్ర రాష్ట్రానికి డబ్బులు ఇచ్చారు సంతోషం. మనకు ఇవ్వలేదనే తెలంగాణలోని ప్రతిబిడ్డలో ఉన్నది. -మిగతా 2 లో



## ఆర్టీసిని ఆగం చేసిన చరిత్ర హరీష్‌ది

-గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసిని బొందపెట్టింది
-ప్రశ్నోత్తరాల సమయంలో గట్టిగా జవాబిచ్చిన మంత్రి పొన్నం

హైదరాబాద్,
ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్టీసీపై చర్చ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య మాటల యుద్ధం సాగింది. గత ప్రభుత్వం ఆర్టీసీని చంపాలని చూసిందని పొన్నం ఆరోపించారు. ఆర్టీసీ యూనియన్లను గత ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. రూ. 280 కోట్ల బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీకి చెల్లించిందని తెలిపారు. హరీశ్ రావు వ్యాఖ్యలు -మిగతా 2 లో

## పదేళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం

-సమస్యలపై చర్చించేలా అవకాశం
-మంత్రి సీతక్క



హైదరాబాద్,
పదేళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం కనిపిస్తోందని, బీఆర్ఎస్ హయంలో శాసనసభలో ప్రొటెస్ట్ చేస్తే సస్పెండ్ చేసే వారని, తెలంగాణ ఏర్పడిందే నియామకాల మీదని అలాంటి నియామకాలపై -మిగతా 2 లో



## పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

-అధికారుల పనితీరు అలాగే ఉండాలి
-ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి,
రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని మంత్రులు, హెచ్‌వోడీలు, కార్యదర్శులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో 12 లక్షల మంది దుర్భరమైన పేదరికంలో ఉన్నట్టు సమావేశంలో పేర్కొన్నారు. వారందరినీ దాని నుంచి బయటపడేసేలా అమలు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి నిధులు రాబట్టే అంశాలపై సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో మంత్రులు, కార్యదర్శులు, -మిగతా 2 లో

# తెలుసుకోకుండా బడ్జెట్‌పై పోటీపడి విమర్శలా

- తెలంగాణకు ఎన్నో ప్రయోజనాలు సమకూరాయి
- పునర్విభజన చట్టం కింద ఎన్నో అభివృద్ధి పనులు
- బయ్యారం ఉక్కు సాధ్యంకాదనే పెట్టలేదు
- అసెంబ్లీలో తీర్మానంపై మండిపడ్డ కిషన్ రెడ్డి

2



# ఢిల్లీలో దీక్షకు నేను సిద్ధమే

(మొదటి తరువాయి)

తెలంగాణకు నిధులు తెచ్చుడో..సచ్చుడో తేల్చుకుందామని సవాల్ విసిరారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చామని మేమెప్పుడూ పదే పదే చెప్పలేదు. రూ.100 పెట్టి పెట్రోల్ కొన్నారు కానీ, అగ్గిపెట్టి కొనలేదు. అగ్గిపెట్టి మర్చిపోయినట్టు నటించి అమాయక విద్యార్థులను బలిగొనలేదు అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర బ్జడెట్‌లో రాష్ట్రానికి అన్యాయంపై శాసనసభలో చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పరస్పర విమర్శలతో సభ వేడెక్కింది. 'కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై రాష్ట్ర శాసనసభలో ఇవాళ చర్చ సందర్భంగా అన్ని పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడించాయి. బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ ఇప్పటికే మాట్లాడారు. అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సరైన విధానాన్ని పాటించలేదని విమర్శించారు. అనంతరం తీర్మానంపై తన అభిప్రాయాన్ని వినిపించారు. ఆ తర్వాత మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. తెలంగాణకు అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన తీర్మానాన్ని తాము ఏకగ్రీవంగా ఆమోదిస్తామని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందనే విషయం వాస్తవమని హరీశ్‌రావు అన్నారు. ఈ అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తామంటే వచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. అంతేకాదు, బ్జడెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి చూపినందుకు నిరసనగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో దీక్ష చేస్తానంటే తాము మద్దతిస్తామని చెప్పారు. అయితే అందుకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెబుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ఢిల్లీ దీక్షకు వస్తానంటే తాను తప్పకుండా దీక్ష చేస్తానని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిన తీర్మానాన్ని నిరసిస్తూ బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

# బడ్జెట్‌లో అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించడం అసాధ్యం

(మొదటి తరువాయి)

పేర్లే ప్రస్తావించానని ఖర్గే అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చాలాకాలం ఈ దేశాన్ని పాలించింది. చాలా బడ్జెట్‌లు కూడా ప్రవేశపెట్టింది. ప్రతి బడ్జెట్‌లోనూ దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించే అవకాశం రాదనే విషయం ఆ పార్టీకి బాగా తెలుసు' అని నిర్మలా సీతారామన్ వివరించారు.

ఈ ఏడాది ఫిబ్రవరి 1న ఓట్ ఆన్ అకౌంట్ సమర్పించగా, ఈ ఏడాది మొత్తానికి మంగళవారం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టామని, ప్రసంగంలో ఎక్కువ రాష్ట్రాల పేర్లు ప్రస్తావించ లేదని సీతారామన్ చెప్పారు. మోదీ సారథ్యంలోని కేంద్ర మంత్రివర్గం వర్దన్‌లో ఒక నౌకాశ్రయం ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, కానీ మంగళవారంనాటి బడ్జెట్ లో మహారాష్ట్ర ప్రస్తావించలేదని అన్నారు. దాని అర్థం మహారాష్ట్రను నిర్లక్ష్యం చేసినట్టా? అని ప్రశ్నించారు.



తన ప్రసంగంలో ఎక్కువ రాష్ట్రాల పేర్లు, మేజర్ ప్రాజెక్టుల పేర్లు ప్రస్తావనకు రానంత మాత్రాన భారత ప్రభుత్వ స్కీమ్‌లు, పథకాలు వాటికి వర్తించవని అర్థమా వరల్డ్ బ్యాంకు, ఏడీబీ, ఏఐబీ వంటి సంస్థల నుంచి పొందిన ఎయిడెడ్ అసిస్టెన్స్ ఆ రాష్ట్రాలకు వెళ్లవని అర్థమా? అని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రసంగంలో దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లు చోటుచేసుకోవడమనే అశంపై కాంగ్రెస్ పార్టీకి నిర్మలా సీతారామన్ సవాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన బడ్జెట్ ప్రసంగాల్లో అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించిన సందర్భం ఒక్కటైనా ఉందా? అని మంత్రి ప్రశ్నించారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో పలు రాష్ట్రాల పట్ల వివక్ష చూపించారంటూ 'ఇండియా' కూటమి ఎంపీలు పార్లమెంటు ఆవరణలో బుధవారంనాడు నిరసనకు దిగారు. కుర్చీని కాపాడుకునే బడ్జెట్, విపక్షాపూరిత బడ్జెట్‌అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. విపక్ష నేతలు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ సోనియాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, టీఎంపీ ఎంపీ డోలాసేన్ తదితరులు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

# కెసిఆర్ పోరాటం రామాయణమంత

(మొదటి తరువాయి)

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇంత చిన్నచూపా అనే బాధ తప్పకుండా ఉన్నది. తెలంగాణ హక్కులను ఎవరు హరించినా.. ఎవరు ఇబ్బంది పెట్టినా తెలంగాణ ప్రయోజనాల విషయంలో వారి మెడలు వంచే బాధ్యత.. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీగా.. తెలంగాణ గడ్డపై పుట్టిన పార్టీగా బీఆర్ఎస్‌దేననే మాట గుర్తు చేస్తున్నాను. కేసీఆర్ పోరాట పటిమ.. చేసిన కార్యక్రమాలు చెప్పాల్సి వస్తే.. పదేళ్లు కేంద్రంపై చేసిన ప్రయత్నాలు చెప్పాల్సి వస్తే రాసుకుంటే రామాయణమంతా.. చెప్పుకంటే భారతమంతా అంత కథ ఉన్నది. తప్పకుండా తీసుకురావాల్సిన బాధ్యత మామీద ఉన్నదని భావిస్తున్నాం' అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డదో లేదో.. సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయకముందే తెలంగాణలోని ఏడుమండలాలను ఆర్డినెన్స్ ద్వారా ఆనాడు పోలవరం ముంపులో ఆంధ్రాలో కలిపితే మొట్టమొదటిగా స్పందించింది.. రాష్ట్రం బంద్‌కు పిలుపునిచ్చింది.. ఆ నాటి మా పార్టీయే. ప్రభుత్వం ఏర్పాటు చేయకపోయినా కొట్లాడింది మేమే. 2014, సెప్టెంబర్ 7న కేసీఆర్ ప్రధానిని కలిసి తెలంగాణ ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వండి.. హోదా ఇవ్వండని కోరారు. ఒకసారి కాదు 1.15లక్షల కోట్లు రాష్ట్రానికి ఇవ్వాలని సీఎంగా
కేసీఆర్ ఆ నాడు 2016 ఫిబ్రవరి 12లో కోరారు. ఇలా ఎన్నో సందర్భాల్లో కలిశాం. ఒక్కసారి కాదు.. ఎక్కని కొండ లేదు.. మొక్కని బండలేదు అన్నట్లు ప్రతి ప్రాజెక్టు విషయంలో కేంద్రం వద్దకు పలుసార్లు పోయాం. కొన్ని సాధించాం.. కొన్ని సాధించలేకపోయాం. రకరకాల ప్రయత్నాలు చేశాం. వివక్షపూరిత వ్యవహారం చేసినప్పుడు సీఏఏ, ఎన్‌పీఏ, ఎన్ఆర్‌సీలాంటి విషయాల్లో తెలంగాణ శాసనభలో తీర్మానాలు ప్రవేశపెట్టి పాస్ చేసి కేంద్రానికి నిరసన తెలిపాం. విద్యుత్ చట్టం తెచ్చి మోటార్లకు మీటర్లు పెట్టాల్సిందేనని మెడపై కత్తిపెడితే దాన్ని వ్యతిరేకిస్తూ సభలో తీర్మానం చేశాం. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ విషయంలో నిరసన తెలిపాం. ఈ సందర్భంగా ప్రసంగానికి భట్టి విక్రమార్క అడ్డు తగిలారు. దీనికి స్పందిస్తూ వివక్ష ఇవాల్సింది కాదు పదేళ్లది' అన్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నా లెక్కలేదు. ఓబీసీ గణన కావాలని స్టేట్ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాం. ఆఖరికి కేంద్రం రైతుచట్టాలు రైతులకు వ్యతిరేకంగా చేస్తే పార్లమెంట్‌లో నిరసన తెలిపాం. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే మీకెందుకు ఇబ్బంది ? ఏం చెప్పాలో పంపండి. మాట్లాడుతాం. ఏం మాట్లాడాలో మీరే చెబుతారా? ఇది టూమచ్. నేను సీనియర్ సభ్యుడిని. ఐదుసార్లు గెలిచివచ్చాను. ఏం మాట్లాడాలో తెలుసు. హౌస్‌లో ఎలా ఉండాలో తెలుసు. ఈ రకంగా డిక్టేట్ చేయడం సరికాదు. మా పార్టీ పరంగా గతపదేళ్లు ప్రభుత్వంలో కేంద్రం ధాన్యం కొనుగోలు చేయనంటే మొత్తం కేబినెట్ సీఎంతో సహా.. నూకలు తినండి అంటే ఢిల్లీలో ధర్నా చేసి వచ్చిన వాళ్లం. మాకు ఏం కొత్తకాదు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించింది టీఆర్ఎస్ ఎంపీలు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీలో ఇక్కడ మాత్రమే కాకుండా ఢిల్లీలో నిరసన తెలిపింది మా ఎంపీలే'నన్నారు. కంటోన్మెంట్ విషయంలో కేంద్రం ఇబ్బందిపెడుతుంటే వాటిని లేవనెత్తింది మేమే. కోటి ఆశలతో ఏర్పడిన ఈ రాష్ట్రంలో కేంద్ర బడ్జెట్‌లో నిన్న అన్యాయం జరిగింది. రేవంత్‌రెడ్డి చిన్న వయసులోనే సీఎం అయ్యారు. కష్టపడి వచ్చారు. సంతోషం. రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు. ఉత్సాహంగా చాలా ఉత్సాహంగా ప్రధానిని, కేంద్రమంత్రులను కలిశారు. కలిసి ఎన్నో విజ్ఞాపనలు చేశారు. మేం ఇచ్చినట్లే మీరు రేవంత్‌రెడ్డి వినపత్రాలు ఇచ్చారు. కానీ, న్యాయం మీకు జరుగలేదు. మేం మొదటి చెప్పేది అదే. ప్రొఫెసర్ జయశంకర్ ఎప్పుడూ చెప్పేవారు. యాచిస్తే రాదు తెలంగాణ.. శాసిస్తే తెలంగాణ వస్తది చెప్పేవారు. ఇప్పుడు కూడా అదే చెబుతున్నాం. శాసించే స్థితిలో తెలంగాణ ఉండాలి. ఆనాడు సహకారం అందించినా,.. సమరం సాగించినా తెలంగాణ ప్రయోజనాలకే. ఏ రకమైన లాలూచి.. వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజీపడలేదు. ఏడుమండలాలు గుంజుకున్నప్పుడు నిరసించింది మేమే.. నిరసన తెలిపింది మేమే. పదేళ్లలో ఐదేళ్లు కేంద్రంలో ఎంపీగా ఉన్నారు. ఒక్కరోజు గొంతు విప్పారా? తెలంగాణ రాష్ట్రం రావాల్సిన హక్కుల గురించి పార్లమెంట్‌లో ప్రసంగించారా? అంటూ నిలదీశారు. కేటీఆర్ ప్రసంగానికి స్పీకర్ మాట్లాడుతూ.. తీర్మానంపై మాట్లాడాలని సూచించగా.. తీర్మానం ఎక్కడ పెట్టారని ప్రశ్నించారు. నోటిమాటలతో తీర్మానాలు కావాన్నారు. చర్చపై మాట్లాడుతున్నాం. మీరు రాసిస్తే అదే చదువుతా. చర్చలో పాల్గొని మాట్లాడున్నాం. హైకోర్టు విభజన కూడా పోరాటాలతోనే సాధించాం. కృష్ణా జలాల విషయంలో ట్రిబ్యునల్ తేల్చాలని.. రెఫర్ చేయాలంటే పదేళ్ల వెంటపడితే.. చివరకు కేసీఆర్ గట్టిగా నిలదీస్తే మొన్న ట్రిబ్యునల్‌కు రెఫర్ చేశారు. మేం సాధించిన అతిపెద్ద విజయం. అందుకే శాసించి సాధించుకోవాలి తప్పా.. యాచిస్తే కేంద్రం లొంగదు' అన్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి తరువాయి)

హెచ్‌వోడీలతో ఆయన సమావేశమయ్యారు.

ప్రభుత్వ సమీక్షలన్నీ నిర్దేశిత సమయంలోగానే పూర్తయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు వినూత్న ఆలోచనలు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పరిపాలనపై ఫోకస్ పెట్టాలన్న చంద్రబాబు.. కేంద్ర నుంచి తెచ్చే ఏ ఒక్క రూపాయిని వదలకుండా పూర్తి స్థాయిలో కేంద్ర పథకాలను అధ్యయనం చేయాలని వెల్లడించారు. మూస ధోరణిలో కాకుండా వినూత్నంగా ఆలోచన చేయాలన్నారు. పరిపాలనలో భాగంగా అధికారులకు తన వైపు నుంచి 100 శాతం మద్దతు ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. అధికారులకు వీలైనంత వరకు హ్యాండ్ హోల్డింగ్ అందిస్తామన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే తానూ కఠినంగా ఉంటానని తెలిపారు. గంటల తరబడి సమీక్షలకు తాను స్వస్తి పలికానని, అధికారులు కూడా రిజల్ట్ ఒరియేంటెడ్ పద్ధతిలో సమీక్షలు చేపట్టాలని సూచించారు.



# నేడు అసెంబ్లీలో బడ్జెట్ సమర్పణ

(మొదటి తరువాయి)

ం12 గంటలకు డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. తర్వాత బడ్జెట్‌పై చర్చ జరగనుంది. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి బడ్జెట్‌పై చర్చకు సమాధానం ఇచ్చే అవకాశం ఉంది.కాగా, శాసనసభలో బుధవారం తెంగాణకు అన్యాయం' అనే తీర్మానంపై చర్చ జరిగింది. అన్ని పార్టీల నేతలు ఈ తీర్మానంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. బీఆర్ఎస్ తరఫున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో మాట్లాడారు. తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.

# ఆర్టీసిని ఆగం చేసిన చరిత్ర హరీష్‌ది

(మొదటి తరువాయి)

దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నాయన్నారు. హరీష్ రావు ఆర్టీసీ గౌరవాధ్యక్షులుగా ఉన్నారని గుర్తు చేశారు. రిటైర్డ్ ఆఫీసరైన వాళ్ల బంధువును ఎండీగా పెట్టుకుని ఆర్టీసీని ఆగం చేశారని ఆరోపించారు. సమ్మె సమయంలో ఆర్టీసీ ఉండదని బెదిరించారని కార్మికులను బెదిరించారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక మూడు వేల ఉద్యోగాల భర్తీకి నిర్ణయం తీసుకొని నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. అప్పుడు ఫైనాన్స్ మంత్రిగా ఉన్న హరీశ్ రావు బడ్జెట్ లో రూ. 1500 కోట్లు కేటాయించి 400 కోట్లు కూడా ఇవ్వలేదన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, జాగాలను లీజులకు తీసుకు బకాయిలు కూడా కట్టేదని విమర్శించారు. దీనిపై సీపీఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు స్పందిస్తూ.. ఆర్టీసీ యూనియన్లపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదన్నారు. ఆర్టీసీలో తమ పార్టీ అనుబంధం సంఘం గుర్తింపు యూనియన్ గా ఉందన్నారు. ఖమ్మంలో ఓ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్నారని, ఎంతో మంచి వ్యక్తి చనిపోయారని గుర్తు చేశారు. యూనియన్లను రద్దు చేసిన వారికి మాట్లాడే అర్హత లేదని అన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోడియం దగ్గర బైఠాయించి నిరసనకు దిగారు. ఇదే ప్రశ్నపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. ఆర్టీసీ యూనియన్ కు గౌరవాధ్యక్షుడిగా ఉన్న హరీశ్ రావును తప్పించేందుకే అప్పటి సీఎం కేసీఆర్ ఆర్టీసీ సంఘాల రద్దు నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు

# పదేళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం

(మొదటి తరువాయి)

అధికారంలో వున్నపుడు బీఆర్ఎస్ స్పందించలేదని మంత్రి సీతక్క ఆరోపించారు. బుధవారం అసెంబ్లీ లాబీలో మంత్రి మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. కాంగ్రెస్ అధికారం రాగానే 30 వేల ఉద్యోగాలతో పాటు, జాబ్ నోటిఫికేషన్‌లు ఇచ్చామన్నారు. అధికారం పోయాక బీఆర్ఎస్ నేతలకు నిరుద్యోగులు గుర్తుకు వచ్చి ప్రొటెస్ట్ చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లుగా ఉద్యోగాల భర్తీని పట్టించుకోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ కోసం డిమాండ్ చేయడం విడ్డూరమన్నారు. అసెంబ్లీ పోడియంలోకి వెల్లినా.. ప్లకార్డులు ప్రదర్శించినా.. గత ప్రభుత్వం సస్పెండ్ చేసేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయడంలేదని మంత్రి సీతక్క అన్నారు. గతంలో నిరసనలను అణగదొక్కిన బీఆర్ఎస్.. ఇప్పుడు నిరసనకు దిగడం ఆశ్చర్యకరమన్నారు. బీఆర్ఎస్ నిరసనలతో
రాష్ట్రంలో ఎంత ప్రజా స్వామ్యం వుందో అర్థం అవుతుందని, ఉద్యోగాల భర్తీలో వున్న చిక్కు ముడులను విప్పి నియామకాలు చేపట్టామని చెప్పారు. త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారామె.

# తెలుసుకోకుండా బడ్జెట్‌పై పోటీపడి విమర్శలా

**-తెలంగాణకు ఎన్నో ప్రయోజనాలు సమకూరాయి**
**-పునర్విభజన చట్టం కింద ఎన్నో అభివృద్ధి పనులు**
**-బయ్యారం ఉక్కు సాధ్యంకాదనే పెట్టలేదు**
**-అసెంబ్లీలో తీర్మానంపై మండిపడ్డ కిషన్ రెడ్డి**

న్యూఢిల్లీ,
భారాస, కాంగ్రెస్ నేతలు పోటీపడి మరీ ప్రధాని మోదీని విమర్శిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని, ఓట్ల కోసం తప్ప ప్రజలకు నిధులు ఖర్చు చేయట్లేదని ఆరోపించారు. సంక్షేమ పథకాల కోసం కేంద్రం రూ.6లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని భారాస, కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్న నేపథ్యంలో ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. పునర్విభజన చట్టం కింద అనేక హామీలు అమలు చేశాం. రామగుండంలో విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేశాం. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని శంకుస్థాపన చేశారు. గిరిజన వర్సిటీ కోసం కేంద్రం నిధులు మంజూరు చేసింది. జీఎస్టీ పరిహారం కింద రూ.7వేల కోట్లు అందజేశాం. జాతీయ రహదారుల కోసం రూ.1.10లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటికే రూ.వేల కోట్లతో రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కోసం రూ.700 కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం రూ.1,248 కోట్లు కేటాయించింది'అని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌పై రేవంత్ వ్యాఖ్యలను ఆయన ఖండించారు.

# ఖమ్మం ప్రభుత్వ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

-డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్,యస్.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి తుడుం.ప్రవీణ్ లు డిమాండ్

-మెనూ అమలుచేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సూపర్ డెంట్,వార్డెన్

-నెలకు రూ.3,000 చెల్లిస్తేనే హాస్టల్ లో లేదంటే బూతు ప్రాణమే

-సమస్యల పరిష్కారానికై గత 15 రోజుల క్రితం విద్యార్థినిలే స్వయంగా కలక్టర్ కి పిర్యాదు చేసిన స్పందించని జిల్లా అధికార యంత్రాంగం

-విధులో నిర్లక్ష్యంగా ఉంటూ సూపర్ డెంట్, వార్డెన్ మధ్య సమన్వయ లోపంతో హాస్టల్ లో తగ్గిన అడ్మిషన్లు

-డి.వై.యఫ్.ఐ,యస్.యఫ్.ఐ నాయకత్వం దృష్టికి తీసుకొచ్చిన వర్కింగ్ ఉమెన్స్



**తరంగాలు ఖమ్మం :**గత 15 రోజుల క్రితం విద్యార్థినిలే స్వయంగా కలక్టర్ కి పిర్యాదు చేసిన జిల్లా అధికార యంత్రాంగం స్పందించలేదని,ఖమ్మం ప్రభుత్వ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలనీ డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్,యస్.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి తుడుం.ప్రవీణ్ లు డిమాండ్ చేశారు.స్థానిక ఖమ్మం నగరంలోని వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నీ డి.వై.యఫ్.ఐ,యస్.యఫ్.ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గత 2020 సంవత్సరం నుండి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఖమ్మం వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నడుస్తుందని,జనరల్ గా నెలకు అవ్వే మెయింట్ నెస్ కి రిజిస్ట్రార్ లెక్కపత్రం లేకుండా నెలకు రూ,2000 వసూళ్లు చేస్తూ 2024 జులై నుండి నెలకు రూ,3000 ఇవ్వాలని లేకుంటే హాస్టల్ లో ఉండవద్దని,మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని,వారికి సరిపడా భోజనం,కూరలు వేయడం లేదని హాస్టల్ నీ సూపర్ డెంట్,వార్డెన్ వాళ్ళ ఇష్టానుసారంగా నడిపిస్తూ మానసికంగా భూతులు తిడుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని వసతి గృహంలో ఉంటున్న వర్కింగ్ ఉమెన్స్ డి.వై.యఫ్.ఐ,యస్.యఫ్.ఐ నాయకత్వం దృష్టికి తీసుకొచ్చారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్,యస్.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి తుడుం.ప్రవీణ్ లు మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ సమస్యలపై స్వయంగా వారే కలెక్టర్ నీ కలిసి వారి గోడు చెప్పుకున్న విచరిస్తామని చెప్పి ఇంతవరకు జిల్లా అధికార యంత్రాంగం స్పందించకపోవడం సరైంది కాదన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నెలకు మెస్ మెయింట్ నెన్స్ కు అవ్వె చార్జీలకు సక్రమంగా రిజిస్ట్రార్ చేయకుండా యువతుల నుండి నెలకు రూ,2000 వసూళ్లు చేయకూడదని, ఎంత ఖర్చు అయితే అంతే వసూళ్లు చేయాలని వారు తెలిపారు. జులై నుండి రూ.3000 చెల్లించాలని లేకుంటే హాస్టల్ లో ఉండవద్దనీ ఉకుం జారిచేయడానికి సూపర్ డెంట్ కి వార్డెన్ కి అధికారం లేదని,విధులో నిర్లక్ష్యంగా ఉంటూ సూపర్ డెంట్, వార్డెన్ మధ్య సమన్వయ లోపంతో హాస్టల్ లో అడ్మిషన్లు తగ్గాయని వారు ఆరోపించారు.వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నీ సందర్శించి విచారణ జరిపించి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యస్.యఫ్.ఐ,డి.వై.యఫ్.ఐ జిల్లా నాయకులు ప్రేమ్ కుమార్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# తండాలు గ్రామపంచాయితీలుగా ఉన్నతికరణ చేయాలి

-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** తెలంగాణ రాష్ట్రంలో తాండలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని బుధవారం రోజు అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు.గత ప్రభుత్వం లో తెలంగాణ రాష్ట్రం లో 5848 తాండల్లో సుమారు 1271తాండలను మాత్రమే గ్రామపంచాయతీలుగా చేసారని కానీ అభివృద్ధి చేయలేదన్నారు.గతంలో ఏర్పాటు చేసిన తండా గ్రామపంచాయతీలకు పక్క భవనం నిర్మించకపోవడం వల్ల చెట్ల కింద పరిపాలన చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు.గత ప్రభుత్వం లో సర్పంచులకు నిధులు ఇవ్వకపోవడం తో ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో మిగిలిన తాండలను గ్రామపంచాయతీలుగా చేసి తాండలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.

# వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కలిపించాలి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో వికలాంగుల పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ లోడి ధనంజయ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వికలాంగులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని , మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని , ఉత్తమ్ కుమార్ రెడ్డిని , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని కోరారు . వికలాంగులపై చాలా దాడులు జరుగుతున్నాయని ప్రభుత్వం కొత్త చట్టం తీసుకొచ్చి వికలాంగులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .

# స్మార్ట్ కిడ్ పాఠశాలలో జ్యూట్ బ్యాగుల తయారీకరణ

-బ్యాగులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేసిన జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని తెలిపారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలన్న సామాజిక బాధ్యతతో జ్యూట్ బ్యాగులను తయారు చేయించి పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు.గత మూడు సంవత్సరాలుగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల జ్యూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం పాఠశాల సామాజిక బాధ్యతను తెలియజేస్తుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ, తమ పాఠశాలలో గత మూడు సంవత్సరాలుగా జ్యూట్ బ్యాగులను పంపిణీ చేస్తున్నామని,విద్యార్థులకు, తల్లిదండ్రులకు తమ ప్రాంతంలోని ప్రజలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



మిర్యాలగూడ అవంతిపురంసరస్వతి దేవాలయంలో శాకంబరి దేవి అలంకరణ మహోత్సవం ఘనంగా జరిగింది ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో అమ్మవారి కూరగాయలతో అలంకరణ చేసి పల్లకితో ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో త్రిపురనేని డాక్టర్ శరత్ బాబు రామకోటేశ్వరరావు సత్యనారాయణ జయశంకర్ రాంప్రసాద్ రామ్మూర్తి ఆలయాల పూజారులు పరశు రాం రాధాకృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# మహిళ శక్తి క్రింద లబ్దిదారుల ఎంపిక పకడ్బందీగా చేయాలి





-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రభుత్వం మహిళా శక్తి కింద చేపట్టిన వివిధ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో మహిళా శక్తి కార్యక్రమ యూనిట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండల వారిగా మహిళా శక్తి కార్యక్రమ కార్యాచరణ చేయాలన్నారు. ఇందులో భాగంగా ఆయా ప్రాంతంలో ఉన్న డిమాండ్ ను బట్టి యూనిట్ల ఎంపిక చేయాలన్నారు.బ్యాంకు లింకేజ్ రుణాలతో పచ్చళ్ళ తయారీ,కిరాణా,మొబైల్ టిఫిన్,టైలరింగ్, మెకానిక్, టీ స్టాల్,మెడికల్ షాపు,ఫర్టిలైజర్ షాప్,మీ సేవా,పాడి పశువుల, పౌల్ట్రీ,బోటిక్,లాండ్రీ, బ్యూటీపార్లర్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటు కోరకు లబ్దిదారుల ఎంపిక చేపట్టాలని తెలిపారు. ఇదివరకే సంబంధిత యూనిట్లను నడుపుతూ, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఒకే గ్రామం, ప్రాంతంలో ఒకే తరహా యూనిట్లు ఒకటి కంటే ఎక్కువ ఏర్పాటు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యూనిట్ క్యాచ్ మెంట్ ఏరియా లాభదాయకంగా వుండేలా చూడాలన్నారు. మెడికల్, ఫర్టిలైజర్, మీ సేవా తదితర యూనిట్లకు లైసెన్సులు తప్పనిసరి అని తెలిపారు. మండలాల వారిగా గుర్తించి, ఎంపికయిన యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని, వారం వారం వారిగా గ్రౌండింగ్ యూనిట్ల లక్ష్యం పెట్టుకొని, తదనుగుణంగా కార్యాచరణ చేయాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ నుండి, యూనిట్లు ఆయా వ్యాపారంలో నిలద్రొక్కుకోవడానికి కొంతకాలం పాటు అధికారులు పర్యవేక్షణ చేస్తూ, సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ అన్నారు. సృజనాత్మక యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం కింద ఎంపిక చేసిన లబ్ధిదారులు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలని,ఈ దిశగా వ్యాపార ధోరణితో ఎదగాలని ఉత్సాహంగా ఉన్న మహిళా సంఘాలకు ప్రాధాన్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, డిపిఎం లు శ్రీనివాస రెడ్డి, రేవతి,దర్గయ్య, డి.శ్రీనివాస్, పద్మ, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కదిరే కృష్ణ ను చంపుతానని బెదిరించిన చికోటి ప్రవీణ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

-చికోటి ప్రవీణ్ వాక్యాలను తీవ్రంగా ఖండించిన బహుజనసేన రాష్ట్ర కార్యదర్శి మంకాల మల్లేష్



**తరంగాలు న్యూస్ తొరూర్....** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బహుజనసేన రాష్ట్ర కార్యదర్శి మంకాల మల్లేష్ మాట్లాడుతూవెంకటేశ్వర సుప్రభాతం పై అనుచిత వ్యాఖ్యలు చేశారని హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ కదిరి కృష్ణ పై వివిధ పోలీస్ స్టేషన్ లలో కేసులు పెట్టడం జరిగింది. ఒక ప్రైవేటు కార్యక్రమంలో డాక్టర్ కదిరి కృష్ణ మాట్లాడుతూ సంస్కృతుల్లో ఉన్న వెంకటేశ్వర సుప్రభాతాన్ని తెలుగులో అనువదిస్తూ అర్థం చెప్పే ప్రయత్నం చేస్తూ వివరణ ఇచ్చారే గాని ఎవరిని నిందించలేదు ,దూషించలేదు. మొత్తం వీడియోలు చూపించకుండా కాంట్రవర్సీ చేసే అంశాలను ఆడ్ చేసి దానిని సోషల్ మీడియాలో ప్రచారం చేసి వ్యక్తిగత ఇమేజ్ కోసం వాడుకోవాలని చూస్తూ హిందూ సమాజాన్ని రెచ్చగొడుతున్నారు కదిరి కృష్ణ ఈ విషయంపై వివరణ ఇస్తూ నేను మాట్లాడిన మాటల వల్ల మీ మనోభావాలు దెబ్బతింటే క్షమించండి అని కూడా కోరడమైనది. అయినా కూడా చట్టం నీ లెక్కచేయకుండా డాక్టర్ కదిరి కృష్ణ గారిని నరకండి ,కొట్టండి చంపండి ,భౌతిక దాడులు చేయండి అంటూ ,నాన్న బూతులు తిడుతూ చీకోటి ప్రవీణ్ రెచ్చగొట్టే వ్యాఖ్యల వాళ్ల ,ఆ మాటల వల్ల రాష్ట్రంలో, దేశంలో శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లె అవకాశం ఉంది గనుక తనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తనను అదుపులోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని మీడియా ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాం

# పాఠశాల విద్యార్థులకు టైలు మరియు బెల్టులు బహూకరణ

**-మహబూబాబాద్ సైబర్ క్రైమ్స్ డియస్పీ కొండ్లె శ్రీనివాస్ దాతృత్వంతో**





**తరంగాలు న్యూస్ తొర్రూర్...**
తన పుట్టిన ఊరిపై ఉన్న మమకారం,ప్రభుత్వ పాఠశాలపై ఉన్న ప్రేమాభిమానంతో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన మహబూబాబాద్ సైబర్ క్రైమ్స్ డియస్పీ కొండ్లె శ్రీనివాస్ - పద్మ దంపతులు స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సుమారు రూ.లు నాలుగు విలువగల టై,బెల్టులకోసం ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందించారు.ఈ సందర్భంగా పాఠశాల పక్షాన ఆయనకు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనుమాండ్ల విమలాదేవి,సహ ఉపాధ్యాయులు స్వాతి, కరుణాకర్,భీమా,శ్రీనివాస్ తో పాటుగా అంగన్వాడీ ఇన్సుస్ట్రక్టర్ దేవేంద్ర,ఆయా ఎల్లమ్మతో పాటుగా మధ్యాహ్న భోజన సహాయకురాలు లచ్చమ్మ,రాములమ్మ,ఉదయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు 8 మంది ఎంపీలను ఇస్తే కేంద్ర బడ్జెట్లో తెలంగాణకుమొండిచేయి

**- పోగుల సైదులు గౌడ్**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేతి ఇస్తూ నిధులు కేటాయించకపోవడానికి తెలంగాణ బిజెపి ఎంపీలు ప్రేక్షకులుగా చూస్తూ ఉండడం బడ్జెట్ కేటాయింపుల్లో కాంగ్రెస్ సర్కార్ విఫలమయ్యారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై చులకన భావన వ్యక్తం చేయడం తగదన్నారు కేంద్రంలో అధికారం రావడానికి 8 పార్లమెంటు స్థానాలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం వివక్షతకు గురికావడానికి బిజెపి ఎంపీలు ఏ విధంగా స్వీకరించారు చెప్పాలన్నారు పైగా బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి నాయకులు మాట్లాడడం శోచనీయమన్నారు అన్యాయం జరిగిన రాష్ట్రంలో అధికార పార్టీ ప్రతినిధులుగా ఉండి ఇలా చేయడం తగదన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అన్యాయంపై గట్టిగా నినదించాలన్నారు దేశంలోని అన్ని రాష్ట్రాలపై సమానమైన ప్రేమ వ్యక్తం చేయాలన్నారు లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు వడ్డబోయిన సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వానపడిందా రోడ్డు బురదమయం

**-నడవలేం, ద్విచక్ర వాహనాల పైన ప్రయాణం చేయలేము**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగారాజుపల్లి గ్రామంలో బుధవారం రోజు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎర్ర రాజిరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాన వచ్చిందంటే చాలు రోడ్డు మొత్తం బురుదమయం అని నడుచుకుంటూ పోలేము బండిని కూడా నడుపలేము అని హైవే రోడ్డు ఎక్కాలంటే చాలా కష్టంగా ఉందని ఎన్ హెచ్ 930 రోడ్డుకి ఆరు ఫర్లాంగుల దూరం ఉంది అన్నారు . గత ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజల బాధలు అర్థం చేసుకొని వెంటనే రోడ్డు వేయించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి విజ్ఞప్తి చేశారు.

# బిజేపి మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలుగా శామకుర చిత్రలేఖ మధు ముదిరాజ్

**-నియామకం పత్రం అందజేసిన బిజేపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్,మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర**

**-పాల్గొన్న అత్మకూరు మండల అధ్యక్షుడు గజరాజు కాశినాధ్,మండల నాయకులు**





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఏం) మండలంలోని కోరటికల్ గ్రామానికి చెందిన శామకూర చిత్రలేఖ మధు ముదిరాజు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపా అధ్యక్షురాలుగా నియమకం అయ్యారు.ఈ మేరకు మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర (బుల్లెట్ మాధురి) నియామక పత్రాన్ని విడుదల చేశారు. మంగళవారం చౌటుప్పల్ లో జరిగిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని శామకూర చిత్రలేఖ మధు ముదిరాజు అందుకున్నారు.ఈ సందర్భంగా బిజేపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతు జిల్లాలో బిజేపి మహిళా మోర్చా బలోపితానికి కృషి చేయాలన్నారు.బిజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు గా ఎన్నికైన శామకూర చిత్రలేఖ మధు ముదిరాజ్ మాట్లాడుతు రాష్టంలో మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టడంలో గత బిఆర్ఎస్,నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు.బిజెపి మహిళా మోర్చ ఆధ్వర్యంలో జిల్లాలో మహిళా సమస్యలపై,వారి ఆర్థిక రాజకీయ ప్రయోజనాలపై త్వరలో కార్యాచరణ చేపడుతామని అన్నారు.నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన బిజేపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ కి,బిజేపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్రకి,బిజేపి ఆత్మకూరు (ఎం) మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాధ్ కి,జిల్లా , మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. జిల్లాలో బిజేపి, మహిళ మోర్చ బలోపితానికి కృషి చేస్తానని అన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు




**తరంగాలు/ఖమ్మం అర్బన్ ప్రతినిధి ఖమ్మం :**
మాజీ మంత్రి బి ఆర్ ఏస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా జన్మదిన వేడుకలు,ఖమ్మం నగర బిఆర్ఏస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొలుత స్థానిక 53వ డివిజన్ ఎన్ఎస్పి క్యాంప్ రామాలయం రోడ్డు నందు మొక్కలు నాటి అనంతరం జీవన సంధ్య వృద్ధాశ్రమం నందు వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి కేటీఆర్ కి శుభాకాంక్షలు తెలియపరిచారు.అనంతరం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణి పంపిణీ చేశారు.24వ డివిజన్ మహిళా నాయకురాలు ఉబ్బలపల్లి నిరోషా ఆధ్వర్యంలో వారి డివిజన్ నందు ఇంటి పెద్దదిక్కు కోల్పోయి వారి పిల్లలకు స్కూల్ ఫీజు కట్టలేని దుస్థితిలో ఉన్న నిరుపేద కుటుంబానికి పిల్లల స్కూల్ ఫీజ్ మరియు దుస్తులు నిత్యావసర సరుకులు పంపిణి చేసి కేక్ కటింగ్ చేశారు.23 డివిజన్ యూత్ నాయకుడు మునాఫ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి చెట్లు నాటే కార్యక్రమం చేశారు. తదనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కలవకుంట్ల తారక రామారావు ఉద్యమ ప్రస్థానం లోనే కాదు ,తెలంగాణ ఉజ్వల ప్రగతి ప్రస్థానంలోనూ చెరగని ముద్ర వేసుకున్నారు, ఆగమైతది అనుకున్న హైదరాబాదును ఆర్థిక ప్రగతిలో అగ్రగామిగా తీర్చిదిద్దిన అలుపెరగని శ్రామికుడు ,తన చమటను, తన రక్తాన్ని ,తన మేధస్సును, తెలంగాణ ఎకనామిక్ ఇంజన్ కు ఇంధనంగా మలిచి యువత భవితకు బంగారు బాటలు వేసిన దార్శనికుడు ,దిగ్గజ కంపెనీలన్నింటికీ తెలంగాణను డ్రీమ్ డిస్టినేషన్ గా ఉపాధి కల్పనకు కేరాఫ్ అడ్రస్ గా మార్చిన పట్టువదలని విక్రమార్కుడు, సంక్షేమం సముద్రమంతా అభివృద్ధి ఆకాశమంతా అన్నట్టుగా సాగిన పదేళ్ల పాలనకు పునాది రాళ్లు వేసి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన నవతరం విజనరీ కేటీఆర్,సిరిసిల్ల నుంచి సిలికాన్ వ్యాలీ వరకు కామన్ మ్యాన్ నుంచి కార్పొరేట్ దిగ్గజాల వరకు ప్రతి ఒక్కరిని మెప్పించి ఒప్పించిన ధీరోదాత్తమైన నాయకుడు కేటీఆర్, తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఏకైక ఆశయంగా ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో కదం తొక్కుతున్న కార్య దక్షుడు మన కల్వకుంట్ల తారక రాముడు ,కేటీఆర్ కి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల పక్షాన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు, తెలంగాణ గడ్డపైనే కాదు విశ్వవేదికలపై కూడా వెలిగిన ఈ వేగుచుక్క మన రాష్ట్రాన్ని మరిన్ని సమున్నత శిఖరాలకు చేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మన బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నేత కేటీఆర్ అన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈకార్యక్రమంలో ఖమ్మం ఉమ్మడి జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, పల్లా రోస్ లీనా,పగడాల శ్రీవిద్య, మోతారపు శ్రావణీ సుధాకర్,రుద్ర గాని ఉపేందర్, బుర్రి వెంకట్,పసుమర్తి రామ్మోహన్, దండా జ్యోతి రెడ్డి, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్,మొక్కల రాజేష్, బి ఆర్ ఏస్ పార్టీ నాయకులు మచ్చ నరేందర్, పళ్ళ రాజశేఖర్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు తాజ్, న్యాయవాది జేఏసీ నాయకులు బిచ్చల తిరుమలరావు,దేవ భక్తిని కిషోర్, పిఎరవికిరణ్,నగర ప్రచార కార్యదర్శి షకీనా, ఉస్మాన్, చంద్రకాని శ్రీనివాస్, షేక్ అబ్బాస్,సైదా హుస్సేన్, ఖాసిం,ఆరెంపుల వీరభద్రం, మాతంగి అనిల్ ,నెమలి కిషోర్,నార్మళ్ళ వెంకన్న, సూత్రాల శ్రీనివాస్, ఇలియాజ్, బండారు శ్రీనివాస్,తలారి కిట్టు, ఖాదర్, వెంకట్, చంద్రకాంత్ లింగయ్య, ఆలకుంట రవి, ఎల్లయ్య,గుంటి రాజు, పిట్టల హరి,శ్రీను,బొల్లం నరసింహారావు,బిఆర్ ఏస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 9న జరిగే ఢిల్లీలో మాదిగల మహాధర్నా ను విజయవంతం చేయాలి.

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొట్ల శంకర్ మాదిగ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురెళ్ళ రమేష్ మాదిగ పిలుపు**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
ఎస్సీ వర్గీకరణ సాధించడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం అని సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని ఎంఆర్ పీ ఎస్ రాష్ట్ర అధికారి ప్రతినిధి బొట్ల శంకర్ మాదిగ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరేళ్ల రమేష్ మాదిగ అన్నారు. భువనగిరి కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో బుధవారం రోజున హలో మాదిగ చలో ఢిల్లీ మాదిగల మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షుడు భూషి మహేష్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మాదిగ మాదిగ ఉప కులాల న్యాయమైన డిమాండ్ ఏబిసిడి వర్గీకరణ అన్నారు. వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. 10 సంవత్సరాల క్రితం కేంద్రం లో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి చెయ్యకపోవడం , అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఏబిసిడి వర్గీకరణ చేసి చట్టబద్ధత కల్పిస్తామని మాట ఇచ్చి మోసం చేసిందన్నారు. వర్గీకరణ లేకపోవడం వలన మాదిగలు విద్య ఉద్యోగ అవకాశాలకు దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు వరీకరణ సాధనకై వచ్చేనెల 9న హలో మాదిగ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగలు మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగాపురం స్వామి, రాష్ట్ర కార్యదర్శి భైరపాక నాగరాజు, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బొట్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సంఘీ స్వామి, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంపల్లి వెంకట్, జిల్లా నాయకులు ఇటికాల శ్రీను, కొంపల్లి భాస్కర్, వివిధ మండల అధ్యక్షులు వంగపల్లి చిరంజీవి, తుడి నారాయణ, జెరిపోతుల యాదగిరి, ముదుగుల రామచందర్, బొట్ల పరమేష్, మైలారం రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి తీవ్ర అన్యాయం

**-వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు,కార్యదర్శి మాదినేని,పొన్నం**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడిన బడ్జెట్ వ్యవసాయ రంగానికి తీవ్ర అన్యాయం చేశారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు విమర్శించారు. ప్రపంచంలో అత్యధిక వ్యవసాయ సాగు విస్తీర్ణంలో మొదటిది మన దేశమని అన్నారు. దేశ స్థూల జాతీయోత్పత్తిలో 15% వ్యవసాయ రంగానిదే అయినప్పటికీ ఆ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం గతంలో లాగ పట్టించుకోలేదని 48 లక్షల కోట్ల బడ్జెట్‌లో 1.52 లక్షల కోట్లు కేటాయించి చేతులు దులిపేసుకుందని విమర్శించారు. రైతు పండిరచిన పంటలకు మద్ధతు ధరల ప్రస్తావన లేదని అన్నారు. స్వామినాథన్ సిఫార్సులు అమలు చేస్తూ అన్ని పంటలకు కనీస మద్ధతు ధరలను నిర్వహించి చట్టబద్ధత కల్పించాలని కోరారు.ఉపాధి కూలీల వేతనాల పెంపు, వ్యవసాయ కార్మికుల కూలీల పెంపు వంటి ప్రతిపాదనలు బడ్జెట్‌లో లేకపోవడం సిగ్గుచేటన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 70%గా వున్న ఉపాధి కూలీలకు గత బడ్జెట్‌లో 86 వేల కోట్లు కేటాయించారని, ఈ సంవత్సరం కూడా 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి కేంద్రం చేతులు దులుపుకుందని అన్నారు. గత బడ్జెట్‌లో ఆహార భద్రతకు 2.12 లక్షల కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో 2 వేల కోట్లు తగ్గించిందన్నారు. ఈ కేటాయింపులు చూస్తే ఆహార భద్రతను పూర్తిగా విస్మరించినట్లు ఉందని ఆరోపించారు. బడ్జెట్‌కు వ్యతిరేకంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గాలి అంజయ్య, ప్రజా సంఘాల నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ఆర్.ప్రకాష్, సారంగి పాపారావు, గద్దల జనార్ధన్, వెంకటమ్మ, పడిగల నాగేశ్వరరావు, వర్మ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పై వెళ్లి రోడ్డు మార్గాన్ని పరిశీలించిన డాక్టర్ మట్టా దయానంద్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామం లోని గుట్టపాడు నుండి ముగ్గు వెంకటాపురం రోడ్డు మార్గం పూర్తి గా అస్తవ్యస్తంగా వుందని గ్రామ రైతులు తెలపటం తో స్వయంగా గా గ్రామ రైతులు తో కలిసి ట్రాక్టర్ మీద రోడ్డు మార్గం లో వెళ్లి రోడ్డు ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ పరిశీలించారు.అనంతరం గ్రామ రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు రోడ్డు మార్గం పనులు త్వరలో నే చేపట్టే చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇఛారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వంశీకృష్ణ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల బిఆర్ఎస్వీ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏనూతల వంశీకృష్ణ బుధవారం రోజు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినోత్సవం సందర్భంగా కేటీఆర్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతురాలు పిచ్చమ్మ కుటుంబానికి ఆర్థిక చేయూత





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల నరసింహ, రాములు, లక్ష్మణ్,స్వామి తల్లి పిచ్చమ్మ నిన్న సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతురాలు పసుల పిచ్చమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశానుసారం తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారి కుటుంబానికి 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దిగొజు నర్సింహచారి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకన్న,ముదిరాజు సంఘం గౌరవ అధ్యక్షులు తవిటి రాములు, నాయకులు కట్టేకొల హన్మంతు, రంగ స్వామి,రంగ శ్రీను,నోముల యాదగిరి,దొంతరబోయిన భాస్కర్, ఉగ్గె నరేష్,కోరే మల్లేశం, తవిటి హరినాదం, ఎండి జహంగీర్,డబ్బేటి రాములు,తవిటీ అచ్చయ్య, బూడిద శేఖర్,గట్టు శేఖర్, తవిటి రాజు,గుండెగాని కిరణ్,తొండల అనిల్, రాచమల్ల ప్రసాద్, లోడి మహేష్,వనం నగేష్,గుర్రాల శ్రీను,తవిటి శంకరయ్య,కప్ప సత్తయ్య,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ ఆఫీసులో 75వ వనమహోత్సవంపై సమీక్ష





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు 75వ వనమహోత్సవంపై ఎంపిడిఓ ఎండీ నిరంజన్ వలీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ గ్రామ పంచాయతీ అధికారులపై, క్షేత్ర సహాయకులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సమయానుసారంగా మొక్కలు నాటాలని ఘాటుగా చెప్పారు. పనిచేయని వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓతో పాటు ఎంపీఓ జులూరు పద్మావతి, ఏపీఓ బోడిగే రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు ఏగు మల్లేష్, జెమాండ్ల యాదిరెడ్డి, దంతూరీ శ్రీశైలం, దొమ్మేటీక నిర్మల, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఏఫ్ఏలు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ మనందరి అభిమాన నేత, రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు & బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవనీయులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు బుధవారం మిర్యాలగూడ టౌన్ రెడ్డి కాలనీ నందు గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవనీయులు కల్వకుంట్ల తారక రామారావు 48 వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇట్టి వేడుకకు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి పాల్గొని కేకు కట్ చేసి పార్టీ శ్రేణులందరికీ తినిపించి కేటీఆర్ కి మిర్యాలగూడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నూతన తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ రంగములో కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ఘనత గౌరవనీయులు కేటీఆర్ దే అని వారి చేసిన సేవలను కొనియాడారు. కేటీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండి, రాబోయే కాలములో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమములో కీలక భూమిక పోషించాలని వారి యువ నాయకత్వం భవిష్యత్తులో రాష్ట్రానికి ఎంతో అవసరమని తెలుపుతూ మరొక్కసారి కేటీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమములో డి సి ఎం ఎస్ నల్లగొండ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగా రెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్ బైరం సంపత్ (బుచ్చయ్య), వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, తాజా మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పాలుట్ల బాబయ్య, మాజీ రైతు బంధు సమితి మెంబర్ చౌగాని బిక్షం గౌడ్, పిఏసిఎస్ ఛైర్మన్ వెలిచెటి రామకృష్ణ, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్, సీనియర్ నాయకులు ఎండి. కరీం, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, దారగాని వెంకటేశ్వర్లు, మహిళా మైనారిటీ నాయకులు ఎండి. షెహనాజ్ బేగం, కౌన్సిలర్లు సాదినేని శ్రవంతి శ్రీనివాస రావు, రమావత్ కమిలి భీమ్లా నాయక్, బల్లెం దేవకమ్మ అయోధ్య, తిరుమలగిరి స్వర్ణలత వజ్రం, నాయకులు అయిల వెంకన్న, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, పునాటి లక్ష్మీనారాయణ, గుడిసె దుర్గాప్రసాద్, పశ్యా శ్రీనివాస రెడ్డి, మన్నెం శ్రీనివాస రెడ్డి, కొండారపు నాగేశ్వర రావు, నల్లగ0తుల నాగభూషణం, బాణావత్ సైదా నాయక్, కొండారపు శ్రీనివాస్, ఎస్డీ. బాలేషహీద్, గంటా శ్రావణ్ రెడ్డి, రెడబోతు సంతోష్ రెడ్డి, ఈశ్వరా చారి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, సూర్య నాయక్, రామవతారం, ఫయాజ్, వాజీద్, సాంబశివ రావు, జక్క నాగేశ్వర రావు, కందుల నాగిరెడ్డి, బంగారు సైది రెడ్డి, దైద వెంకటేష్, డివిపి సుబ్బా రావు, ప్రకాష్ నగర్ శ్రీను, తీరాందాసు విష్ణు, జానకి రెడ్డి, గోపాల్ రావు, రమావత్ వినోద్, కేడీపీ, సత్యనారాయణ చారి, ర్యా0బో లక్ష్మయ్య, కుంచం రాజ్ కుమార్, బంగారుగడ్డ సైదులు, యేసు, కిరణ్, బిక్షం,గౌతం, రమేష్ నాయక్,నాగరాజు తదితరులు ఉన్నారు.

# కేర్చిపల్లి నైట్ హాల్ట్ బస్సునుపునరుద్ధరించాలి

**-వెల్వర్తి పీహెచ్ సి కి స్వతంత్ర హోదాను కల్పించాలి**
**-సిపిఎం డిమాండ్**





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామానికి గతంలో వచ్చే నైట్ హాల్ట్ బస్సును వెంటనే పునరుద్ధరించాలని వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్వతంత్ర హోదా కలిపించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి సిపిఎం మండల కమిటీ సభ్యులు కందాడి సత్తిరెడ్డి లు డిమాండ్ చేశారు.బుధవారం సిపిఎం పోరుబాటలో భాగంగా కేర్చిపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ వద్ద ధర్నా నిర్వహించారు అందుబాటులో ఉన్న కారోబార్ కు వినతిపత్రం అందజేశారు.అదేవిధంగా వెలువర్తి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కేర్చుపల్లి గ్రామానికి నైట్ హాల్ట్ బస్సు వచ్చేదని ప్రస్తుతం ఇది రద్దు కావడం వల్ల గ్రామం నుంచి భువనగిరికి వెళ్లే ప్రజలు విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కేర్చుపల్లి వెలువర్తి గ్రామాల మధ్యన ఉన్న బీటీ రోడ్డు ఇరువైపులా రోడ్డుకు అడ్డంగా వచ్చిన కంప చెట్ల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే చెట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. కేర్చుపల్లి నుండి కదిరేణిగూడెం వెళ్లే రోడ్డు గుంతలమయమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పర్మనెంట్ రోడ్డును వేయాలని డిమాండ్ చేశారు వెల్వర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన అక్కడ విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్లకు స్వతంత్ర హోదా కల్పించకపోవడం వల్ల ప్రజలకు సంతకాలు మిగతా అవసరాలు వచ్చినప్పుడు వేములకొండకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని వెంటనే హాస్పిటల్ కు స్వతంత్ర హోదా కల్పించాలని డిమాండ్ చేశారు ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ పోస్ట్ ను నైట్ వాచ్మెన్ స్లీపర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కల్కూరి ముత్యాలు సిపిఎం సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి నాయకులు కందగట్ల సాయిరెడ్డి కందడి శ్రీనివాస్ రెడ్డి బుచ్చిరెడ్డి నరసింహ చంద్రయ్య గ్రామంలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండల పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**తరంగాలు /సంగెం**

సంగెం మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి అధ్యక్షతన ప్రధానమంత్రి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాధవరెడ్డి మాట్లాడుతూ నిన్న మోడీ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశంలో తెలంగాణ రాష్టానికి 0 బడ్జెట్ కేటాయించడం, ఎలక్షన్ సందర్బంగా ఇచ్చిన హామీలను కూడా తుంగలో తొక్కడం జరిగింది, రాష్ట్రంలో 8మంది బీజేపీ ఎంపీ లు గెలిచినా ఆ మంత్రులు వారికి ఈ రాష్ట్రము తో సంబంధం లేనట్టుగా మౌనంగా వుంటున్నారు వారు త్వరగా స్పందించి, బడ్జెట్ తీసుకురావాలి, లేనిచో రాజీనామా చేయాలి అని నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంగెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, సంగెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు, మండల సీనియర్ నాయకులు కందగట్ల నరహరి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గుండేటి రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీలు సంపత్ రెడ్డి, మెట్టుపల్లి మల్లయ్య, మండల సినియర్ నాయకులు పులి సాంబయ్య, కాగితాల జగన్నాథ చారీ, కందిమల్ల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ కావటి వెంకటయ్య, కొంగరి భాస్కర్, గౌడ గాని సారంగం, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గుండేటి శ్రీకర్, ఆగపాటి రామకృష్ణ, సంగెం గ్రామ యూత్ అధ్యక్షులు గుండేటి రాజేష్, మాజీ మండల అధ్యక్షులు మునుకుంట్ల మోహన్, గ్రామ ఉపాధ్యక్షులు మెట్టుపల్లి కుమార్,బీసీ సెల్ గ్రామ అధ్యక్షులు తాటికొండ శ్రావణ్ కుమార్, కుంటపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు పెంతల ప్రతాప్, కాట్రపల్లి గ్రామ అధ్యక్షులు ఐలయ్య,మెట్టుపల్లి ప్రవీణ్ , గుండేటి ప్రకాష్, భాషిపాక యాకూబ్, మాజీ సర్పంచ్ మాదినేని రాంరెడ్డి,జున్న యాకన్నా, రాజు, రమేష్, సదరం చంద్రమొగిలి, సారంగం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగినది.

## వికలాంగులను కించపరిచే స్మిత్ సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలి

**-సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన సింగారం రమేష్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో వికలాంగుల హెల్పింగ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు సింగారం రమేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వికలాంగులను కించపరుస్తూ తన సోషల్ మీడియా అకౌంట్ లో పోస్ట్ పెట్టిన ఐ ఏ ఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వాకి విజ్ఞప్తి చేశారు . వికలాంగుల మీద ఇంకా చిన్న చూపు ఎప్పటికి మారుతుందో అని ఆవేదన వ్యక్తం చేశారు . ఉన్నత విద్యను అభ్యసించిన స్మిత సబర్వాల్ కనీస అవగాహన లేకుండా మాట్లాడడం చాలా బాధాకరమని అన్నారు . రాష్ట్రంలో వికలాంగులపై దాడులు చేసిన , అవమానకరంగా మాట్లాడిన వారిని కఠినంగా శిక్షించే చట్టం తేవాలని ప్రభుత్వ పెద్దలకు మనవి చేశారు . ఈ కార్యక్రమంలో వికలాంగుల హెల్పింగ్ సొసైటీ మండల కన్వీనర్ లోడి ధనంజయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

## పాఖాలను ఎకో టూరిజం గా అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి.

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..**



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

పాఖాలను ఎకో టూరిజం గా అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో పాఖాల సరస్సును ఏకో టూరిజం గా అభివృద్ధి చేయుటకు చేయాల్సిన ప్రతిపాదనలపై సమీక్షించి సమర్దవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులను ఆకర్షించే విధంగా పాకాల సరస్సు పరిసర ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయుటకు పటిష్టమైన ప్రణాళికలు త్వరితంగా సిద్ధం చేయాలని కోరారు.ఈ సమావేశంలో డీసీపీ రవీందర్, జిల్లా టూరిజం అధికారి శివాజీ, హెరిటేజ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం లో జిల్లాను ప్రధమ స్థానంలో నిలపాలి






**-జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

వన మహోత్సవంలో జిల్లాను ప్రధమ స్థానంలో నిలుపుటకు సమన్వయంతో కృషి చేయాలని.జిల్లా కలెక్టర్ డా.సత్య శారద పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ లో బుధవారం జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, జిల్లా ఫారెస్ట్ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో వన మహోత్సవ కార్యక్రమం లో శాఖల వారిగా జిల్లాలో మొక్కలు నాటే లక్ష్యం , సాధించిన ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా టార్గెట్ 25.58 లక్షల మొక్కలు నాటే లక్ష్యం కాగా ఇప్పటివరకు 16 లక్షల 17 వేల మొక్కలు నాటడం జరిగిందని, మిగిలిన లక్ష్యాన్ని జూలై చివరికల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లాలో రహదారుల వెంబడి ఆకర్షణీయమైన అవెన్యూ ప్లాంటేషన్ తో పాటు ఈత,ఖర్జూర, జామ, పళ్ళ మొక్కల తో పాటు కిచెన్ గార్డెన్ కరివేప,నిమ్మ, చింత తదితర మొక్కలను ఎంచుకోవాలని, మెడిసిన్ గార్డెన్ కింద అలోవెరా ,గోరింటాకు,తులసి,కృష్ణ తులసి వనం తదితర మొక్కలను ఎంచుకొని ప్రతి స్కూళ్ళలో ఏర్పాటు చేసినట్లు అయితే పిల్లలకు ఆరోగ్య రీత్యా ఉపయోగంగా ఉంటుందని, బోగేన్విలియా, అలోవెరా,లాంటి మొక్కలు ప్రతి స్కూల్స్ , హాస్టల్ లో ఇలాంటి మొక్కలు పెంచుటకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కి సూచించారు. జిల్లాలో శ్రీగంధం,కొబ్బరి,తదితర మొక్కలను పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి శ్రీనివాస్ రావును సూచించారు.జిల్లాలో వన మహోత్సవం లో బాగంగా meri life.nic.in లాగిన్ ద్వారా నాట్టిన ప్రతి మొక్క, మొక్క పేరు ప్లై కార్డ్ లో వ్రాసి మొక్క ప్రక్కన ఏర్పాటు చేసి అది వచ్చేలామొబైల్ సెల్ఫీ తీసి పైన ఉన్న వెబ్ సైట్ లో అప్లోడ్ చేసినవారిలో ఉత్తములను ఎంపిక చేసి అవార్డ్ ప్రధానం చేస్తామని, జిల్లా ప్రజలందరూ వారి వారి ఇంటి చుట్టూ ప్రక్కలలో మొక్కను నాటి సెల్ఫీ తీసి అప్లోడ్ చేయాలని ఈ సందర్భంగా ప్రజలలకు, అధికారులకు కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాం రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా దయాళ్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి,ఫారెస్ట్ సూపర్డెంట్ సదానందం, మెప్మా పీడీ రేణుక, ఎక్సైజ్ సూపర్ డెంట్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేసిన సందర్భంగా అసెంబ్లీలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి





**-లడ్డు ప్రసాదం పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

తెలంగాణ రాష్ట్ర శాసనసభలోని మంత్రులకు, సభ్యులకు, ఇతరులకు బుధవారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి లక్ష్మీ నర్సింహా స్వామి లడ్డు ప్రసాదం పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారధ్యంలో రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా ఇతర పార్టీ ప్రజా ప్రతినిధులకు, పోలీసులకు, అసెంబ్లీ స్టాఫ్, జర్నలిస్టులకు స్వామి వారి లడ్డు ప్రసాదం పంపిణీ చేసారని అన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన,రాష్ట్రం సుభిక్షంగా ముందుకు పోతుందన్నారు. రుణమాఫీ చేయడంతో రైతుల కుటుంబాల్లో పండుగ చేసుకుంటున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ప్రకటించినట్లుగా ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశారని అన్నారు. 31 వేల కోట్ల రుణమాఫీ చేసినందుకు తెలంగాణ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.దీంతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు.ఆగస్టు 15వ తేదీ వరకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, ఇతర మంత్రులకు రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నగరంలోని చింతల్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యం తో పట్టణ ఆరోగ్య కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.బుధవారం వరంగల్ నగరంలోని చింతల్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి అందిస్తున్న సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా అవుట్ పేషెంట్ రిజిస్టర్, గైనిక్ సంబంధ వైద్య సేవలు, ఇమ్మ్యూనైజేషన్, ఔషధాల ఎక్స్పైర్ తేదీలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్యం కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.ప్రస్తుతం ఓపీలో ప్రతిరోజు 60 నుండి 70 మందికికి వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ కలెక్టర్కు వివరించగా, మరింత మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట ఆరోగ్య కేంద్ర డాక్టర్ దిలీప్, స్థానిక తహసిల్దార్ నాగేశ్వరరావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.అనంతరం కలెక్టర్ స్తంభంపల్లిలోని అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలో ఉన్న తల్లులు బాలింతలు పిల్లలకు అందుతున్న అంగన్వాడి సేవలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పిల్లల బరువు ఎత్తులను పరిశీలించారు పోషకాహార లోపం లేకుండా పిల్లలను పౌష్టికాహారం అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి హైమావతి సిడిపిఓ అంగన్వాడీ టీచర్ తదితరులు ఉన్నారు.

## మంత్రి పొంగులేటి ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి ఫేక్ ఫేస్ బుక్ ఐడి క్రియేట్ చేసిన హ్యాకర్స్

**-ఇది ఫేక్ ఐడి అంటున్న దయాకర్ రెడ్డి**






**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేరు మీద హ్యాకర్స్ ఫేక్ ఫేస్ బుక్ ఐడి ని క్రియేట్ చేశారు. ఇది ఆన్లైన్ మోసగాళ్ళు చేసిన పనేనని మంత్రి పొంగులేటి క్యాంప్ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. కావున మిత్రులెవరూ కూడా ఆ ఐడి నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్ లను అంగికరించొద్దని,మీరు ఎవరు మోసపోవద్దని వారు పంపే మెసేజ్ లకు రిప్లై ఇవ్వొద్దని స్పష్టం చేశారు. ఇవే కాకుండా ఇంకా అనేక రకాలుగా ఫేస్బుక్ ఐడి లు వాట్సాప్ ఐడి లు బ్యాంక్ ఖాతా ఐడీలు వీటన్నిటిని కూడా హ్యాకర్స్ ప్రజలను మోసం చేయడానికి పన్నుతున్న కుట్రని దయాకర్ రెడ్డి స్పష్టం చేస్తూ ప్రజలు ఎవరూ కూడా ఇలాంటివి నమ్మి మోసపోవద్దని, కొన్నిసార్లు మనకు తెలియని ఓటీపీలు కూడా వస్తాయని వాటిని కూడా ఎవరికి చెప్పొద్దని,ఎవరు ఓపెన్ చేయొద్దని దయాకర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఖమ్మంలో పుట్టపాక చేనేత వస్త్ర ఉత్పత్తుల ప్రదర్శనశాల ప్రారంభం

**-ప్రారంభించిన రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** చేనేత రంగానికి పట్టుకొమ్మ 'పట్టుపాక'గా పేరుగాంచిన పుట్టపాక మహిళా చేనేత వస్త్ర ఉత్పత్తుల సహకార సంఘం ఆధ్వర్యంలోని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ మైదానంలో శ్రీ సాయి చేనేత హస్త కళా ప్రదర్శన ఎగ్జిబిషన్ లో ఏర్పాటుచేసిన పుట్టపాక మహిళ చేనేత వస్త్ర ఉత్పత్తుల ప్రదర్శన మరియు విక్రయశాలను తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ పద్మశాలి సంఘం అధ్యక్షులు, 24 వ డివిజన్ కార్పొరేటర్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ చేనేత కళాకారులు తీర్చిదిద్దిన వస్త్రాలను ఆదరించాలని కోరారు. దక్షణ తెలంగాణ చేనేత రంగం లో మూలమైన ఉమ్మడి నల్లగొండ జిల్లా పుట్టపాక గ్రామంలో ఎంతోమంది చేనేత కార్మికులు తమ కళాఖండాలతో ఎన్నో పద్మశ్రీ అవార్డులు, జాతీయ ,అంతర్జాతీయ అవార్డులు సాధించారని అలాంటి పుట్టపాక గ్రామంలో చేనేత కార్మికులతో తయారుచేసిన వస్త్రాలతో ఖమ్మంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు, మహిళలు చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ ప్రదర్శనశాలను సందర్శించాలని కోరారు. రాష్ట్ర చేనేత సహకార హ్యాండ్లూమ్ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సారథ్యంలో చేనేత రంగానికి మంచి రోజులు రాబోతున్నాయని, రైతు భరోసా అనంతరం చేనేత రంగానికి చేయూత నిచ్చే పలు కార్యక్రమాలను చేపట్టబోతున్నామని చెప్పారు.తుమ్మల నాయకత్వంలో చేనేత కార్మికులు ఉపాధి అవకాశాలు మెరుగుపడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. ఈ ప్రదర్శనశాలలో పుట్టపాక సిల్క్ , కాటన్ చీరలు సీకో షర్టింగ్, కాటన్ క్లాత్స్, థెలియా చీరలు & దుపట్టాలు, చున్నీ లు,కాటన్ బెడ్ షీట్లు,దివాన్ సెట్లు, డ్రెస్ మెటీరియల్స్, టాప్స్, టవల్స్ & కెర్చీఫ్ మొదలగు వస్త్రాలు లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్( టి యు డబ్ల్యు జే ఐజేయు ) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, పుట్టపాక గ్రామ సర్పంచ్ సామల భాస్కర్,పుట్టపాక మహిళ చేనేత ఉత్పత్తుల సహకార సంఘం అధ్యక్షురాలు సామల విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గజం పుష్పలత,కోశాధికారి పానుగంటి పద్మ, టి రామకృష్ణ ,సామల హర్షిత్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్పైర్ గోడపత్రిక విడుదల చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
2024-25 ఇన్స్పైర్ మానాక్ అవార్డుల నామినేషన్ ప్రక్రియ గురించి విద్యార్థులలో, ఉపాధ్యాయులలో ప్రేరణ కల్పించడానికి ఉద్దేశించబడిన ఇన్స్పైర్ మనాక్ పోస్టర్ను బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద విడుదల చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి విద్యాధికారి వాసంతి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, ఇతర జిల్లా అధికారులు హాజరయ్యారు. విద్యార్థుల ఆవిష్కరణలను పెంపొందించడానికి వారు సమర్పించినటువంటి ఇన్నోవేటివ్ ఐడియాలకు ప్రభుత్వమే పదివేల రూపాయలు అందించి వారి ఆవిష్కరణలకు రూపం ఇవ్వడానికి దోహదపడే ఇన్స్పైర్ అవార్డులను ఉపయోగించుకోవాల్సిన ఆవశ్యకతను కలెక్టర్ గుర్తుచేస్తూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగానికి సంబంధించిన అన్ని పాఠశాలల నుండి ఐదేసి విద్యార్థుల చొప్పున ఇన్స్పైర్ మనాక్ నామినేషన్లు సమర్పించేలాగా చర్యలు తీసుకోవాలని డీఈఓ కి సూచించారు. ఈ సందర్భంగా, వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలో ప్రతిసారి అత్యధిక నామినేషన్లు సమర్పించే జిల్లాల్లో ఒకటిగా నిలుస్తూ ఉంటుందని వాసంతి కలెక్టర్ కి వివరించారు. డిఇఓ ఆదేశాలతో ఈ విద్యా సంవత్సరం కూడా నామినేషన్ల సంఖ్యను అధికంగా ఉంచడానికి మండల వారీగా కమిటీలను వేసి పాఠశాలలకు కావలసిన మేధో సహాయం, సాంకేతిక అవగాహనను కల్పిస్తున్నట్లుగా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ టీం సభ్యులు కృష్ణ, వాసు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలి

**-పోల గాని వెంకటేష్ గౌడ్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
దేశవ్యాప్తంగా ఉన్న మనోభావాలు దెబ్బ తినేలా కామెంటు చేసిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై 2016 చట్టం ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే సస్పెండ్ చేయాలని రాష్ట్ర వికలాంగుల కన్వీనర్ పోలగాని వెంకటేష్ గౌడ్ బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో దివ్యాంగుల మరియు దివ్యాంగుల ఉద్యోగుల సమక్షంలో మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ నియమకాలలో దివ్యాంగులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు అవసరం లేదని రాజ్యాంగాన్ని ధిక్కరించిన ఆమె రాజ్యాంగం కల్పించిన ఉన్నత ఉద్యోగానికి తక్షణమే రాజీనామా చేయాలన్నారు దివ్యాంగుల కారని వైకల్యం శక్తిసామర్థ్యాలు మీద ప్రభావితం చూపదని శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ ఉత్తమ పార్లమెంటేరియన్ రహిత సూదిని జైపాల్ రెడ్డి బ్రెయిలీ లాంటి ఎంతోమంది దివ్యాంగులు వివిధ రంగాలలో విశేష సేవలు అందించి నిరూపించారని వారి అందరి జీవిత చరిత్ర తెలుసుకోవాలన్నారు బాలలత ఐఏఎస్ సంపాదించడమే కాకుండా త్యాగం చేసి ఎంతోమంది ఐఏఎస్ లను తయారు చేయడానికి కోచింగ్ సెంటర్లు పెట్టిన వారి కంటే గొప్పవారా మీరు వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆమెను విధుల నుంచి తొలగించాలని కోరినారు రాష్ట్ర వికలాంగుల ఫైనాన్స్ చైర్మన్ ముత్తినేని వీరయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి తోటి రాష్ట్ర మంత్రి సీతక్క తోటి ఆమెను విధుల నుంచి తొలగించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను అలాగే వికలాంగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని వికలాంగులను దూషించిన అన్యాయం జరిగిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే యాక్షన్ తీసుకోవాలని కోరుచున్నాను

# సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు

**-గ్రామప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు**

**-గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కదుదుల రామకృష్ణ**



**తరంగాలు న్యూస్ నర్సింహులపేట**
మండల వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నడవలేని విధంగా ఉన్న రోడ్లను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కదుదుల రామకృష్ణ తన సొంత ఖర్చులతో డోజర్ తో సదును చేపించి ఇబ్బంది లేకుండా చేశారు. రామకృష్ణ చేసిన ఈ మంచి పనికి గ్రామస్తులు అభినందించారు.

# ఇందిరా మహిళ కాంటీన్ ఏర్పాటుకు చర్యలు

**-నగర మేయర్ గుండు సుధారాణి**
**-మెప్మా అధికారులతో మహిళాశక్తి కార్యక్రమం అమలు పై సమావేశం**



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
ఇందిరా మహిళ కాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు.బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మెప్మా అధికారులతో ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమ అమలు పై ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళల సర్వతోముఖాభివృద్ధి ధ్యేయంగా మహిళలకు ఆర్థిక పరిపుష్టిని కలిగించి వారి ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్వయం సహాయక మహిళా బృందాలను ప్రోత్సహించి వారికి ఫుడ్ ప్రాసెసింగ్ లో శిక్షణ ఇవ్వడంతో పాటు వారి ద్వారా క్యాంటీన్ల ఏర్పాటు ను ప్రోత్సహించడం జరుగుతుందని ఇందులో భాగంగా బల్దియా ప్రధాన కార్యాలయం కాశీబుగ్గ కాజీపేట సర్కిల్ కార్యాలయాల తో కలిపి బల్దియా వ్యాప్తం గా 5 క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రతిపాదనను సిద్ధం చేయాలని అన్నారు. అదేవిధంగా తొలి దశ లో భాగంగా సుమారు 30 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల ఏర్పాటు కు సభ్యులకు సి ఓ లు అవగాహన కలిగించి వారి చే యూనిట్ల ఏర్పాటు కు చొరవ చూపడం తో పాటు ఎస్ హెచ్ జీ సభ్యులకు ఉపాధి అందించడానికి వివిధ ఉత్పత్తుల తయారీ లో శిక్షణ అందించడానికి శాశ్వతం గా కేంద్రం ఏర్పాటు చేయాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు.ఇట్టి కార్యక్రమంలో టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్ టి ఎం సి రమేష్ సి ఓ లు సకినాల రమేష్ శ్రీలత అలీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అవెన్యూ ప్లాంటేషన్ పనులలో వేగం పెంచండి

**-బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే.**
**-ఉద్యానవన విభాగ అధికారులతో సమావేశం**



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
అవెన్యూ ప్లాంటేషన్ పనులలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు.బుధవారం ప్రధాన కార్యాలయంలో ఉద్యానవన అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సంబంధిత అంశాల పురోగతిపై కమిషనర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అవెన్యూ ప్లాంటేషన్ పనులు కొనసాగుతున్నాయని వర్షాకాలం నేపథ్యంలో అట్టి పనులను వేగం గా పూర్తి చేసి మొక్కలు నాటాలని సూచించిన కమిషనర్ ఇప్పటివరకు పూర్తి చేసిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పార్కు ల నిర్వహణ పురోగతిపై సమీక్షిస్తూ పార్కులు పరిశుభ్రంగా ఉండేలా సహాయ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు జరపాలని మొక్కలు నాటడానికి వీలుగా ట్రాక్టర్ మౌంటెడ్ యంత్రాన్ని అద్దెకు తీసుకొని అట్టి పనుల లో వేగం పెంచాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. స్ట్రెచ్ ల వారిగా ఇప్పటివరకు నాటిన మొక్కల సంఖ్యను అడిగి తెలుసుకున్న కమీషనర్ నాటిన మొక్కల సంబంధిత సమాచారాన్ని జియో ట్యాగ్ చేయడం తో పాటు అక్షాంశ రేఖాంశాల సంబందిత ఫోటోలు తీసుకోవాలని బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్ లలో ఎంపిక చేసిన చెరువు కట్టలను (బండ్) శుభ్రం చేయించి యుద్ధ ప్రాతిపాదికన మొక్కలు నాటే ప్రక్రియను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం "నగర వాటిక" అనే కార్యక్రమాన్ని అటవీ శాఖ వారు నిర్వహిస్తున్నందున అట్టి కార్యక్రమానికి సంబంధించి ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అందులో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని బల్దియా నిర్వహిస్తున్న 8 నర్సరీల్లో మొక్కల పెంపకం జరుగుతున్నందున కొత్త మొక్కల సంఖ్య పాత మొక్కలు పొడవైన మొక్కలు సంబంధ సమాచారం అందుబాటులో ఉండాలని ఈ సందర్భం గా కమీషనర్ అధికారులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్ సహాయ అధికారులు ప్రిన్సి అశ్విని ప్రియాంక అనూహా తదితరులు పాల్గొన్నారు.

# 321వ రోజు అన్నదానం

**-యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ**



తరంగాలు ప్రతినిధి/వరంగల్:
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణం,హనుమకొండ జిల్లాకు చెందిన తిరుమల చంద్రశేఖర్ - శోభన దంపతుల కూతురు తిరుమల ధీయన పుట్టినరోజు సందర్భంగా తిరుమల చంద్రశేఖర్ - శోభన సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 321వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిరుమల చంద్రశేఖర్ - శోభన,ధీయన యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి,ఉప్పరపల్లి రాజ్ కుమార్,మునిగాల రాంప్రసాద్ , సృజన,జ్యోతి,భావన,బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ),ఊరటి రవికుమార్,యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము,సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలి

**-వ్యవసాయ విస్తరణ అధికారి రామకృష్ణ**




తరంగాలు న్యూస్ -నర్సింహులపేట
మండలంలోని అన్ని గ్రామాలలో నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల కేంద్ర వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఓ) రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గతంలో రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల పేర్లు ఏమైనా తప్పులు ఉంటే కూడా సరిచేసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ జులై 30 వ తేదీ వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే కొత్త పాస్ బుక్ లో పొందిన రైతులు పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డును, నామిని ఆధార్ కార్డు దరఖాస్తు ఫామ్ తీసుకొని మండల కేంద్రంలోని రైతువేదికలో సమయానికి అందజేయాలని సూచించారు.

# బీసీ ప్రజా సంఘం ఆధ్వర్యంలో 6 7న చలో ఢిల్లీ



తరంగాలు /సంగెం
తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 6 7 తేది ల లో బీసీ కులగనన సాధన కై చలో ఢిల్లీ కార్యక్రమం వాల్ పోస్టర్ ఆవిష్కరణ, తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టి బీసీల జనాభా ప్రకారం విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని బిసి ప్రజా సంఘం ఆధ్వర్యంలో 6 7 తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బీసీ నాయకులు బయలుదేరి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంటి స్వప్న బీసీ సంఘం రాష్ట్ర నాయకులు వాసం సాంబయ్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ చిత్తారి సంజీవకుమార్ అవునూరి సతీష్ గొంగళ్ళ సాంబయ్య బెజ్జలా కోటి రవి రమేష్ మహిళా నాయకురాళ్ళు మరియు నాయకులు పాల్గొన్నారు.

# మోసం చేసిన మోడీ

**-కేంద్ర బడ్జెట్లో తెలంగాణాకు ఇంత అన్యాయమా...?**
**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు.**




తరంగాలు/మహబూబాబాద్:
కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు.బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బడ్జెట్ పై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కమ్మగాని కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో శంతన్ రామరాజు మాట్లాడుతూ బీజేపీ పార్టీ 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్" పూరా జూటా అని ధ్వజమెత్తారు. దాదాపు అరకోటి కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అరకొర నిధులు కేటాయించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎనిమిది ఎంపీ సీట్లు మీకిస్తే గుండుసున్నా ప్రజల చేతిలో పెట్టడం ఎంత వరకు న్యాయం అని ప్రశ్నించారు. అత్తెసరు మార్కులతో పాసైన మోడీ తన కుర్చీని కాపాడుకునేందుకు తమ దోస్తులున్న రాష్ట్రాలకు ఎక్కువ నిధులిచ్చి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు మొండిచెయ్యి చూపడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా అభివర్ణించారు. పునర్విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన నిధులు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీలు లేక పోగా బయ్యారం ఉక్కు ఊసే లేక పోవడం విచారకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు బంగారుబాట వేస్తుంటే కేంద్రం నిధులు ఇవ్వకుండా ప్రజల్ని వంచిస్తోందని అన్నారు. అసలు బడ్జెట్లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం ఏంటని.. అసలు తెలంగాణ భారత్ లో భాగం కదా అని సూటిగా ప్రశ్నించారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ రాములు నాయక్, గుంజె హన్మంతు, బోడ వెంకన్న, యాకుబ్, రమేష్, జగన్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు




తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:
వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కేక్ కటింగ్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, గుజ్జ.గోపాల్ రావు,మండలాధ్యక్షుడు తూల్ల కుమారస్వామి,మున్సిపల్ వైస్ చైర్మన్ ఎలెందర్ రెడ్డి,కౌన్సిలర్ తోటకురి రాజమణి,శిలివర్.కుమారస్వామి,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి.శ్రీనివాస్,ఏరుకొండ.వేణుగోపాల్ రావు,మండల యూత్ పోనుగొటి.చందర్ రావు,దుగ్యాల్.మాధవరావు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు, ఐత.ఎల్లయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం చదువుకు ఆటంకం కాకూడదు

**-డాక్టర్ అనితా రెడ్డి**



తరంగాలు/వరంగల్:
పేదరికం చదువుకో ఆటంకం కాకూడదని కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. బుధవారం అనురాగ్ సొసైటీ ఆద్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి కాకతీయ యూనివర్సిటీ లో చదువుతున్న డిగ్రీ, పీజీ దివ్యాంగ బాలిక విద్యార్థులకు లాంగ్ నోట్ బుక్స్ ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ చదివే పిల్లలు అంతా పేద పిల్లలు అని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.పిల్లలు క్రమశిక్షణ తో మంచి నడవడికతతో ఒక లక్ష్యము పెట్టుకొని చదువు కోవాలన్నారు.దివ్యాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందని వాటిని వినియోగించుకునేలా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలని అందివచ్చిన అవకాశాలు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి విద్యార్దులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల చేయూత





తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:
వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఎలికట్టే నర్సయ్య ఇల్లు ప్రమాదవశాత్తు సోమవారం దగ్ధమైంది.ఈ ఘటనలో ఇంట్లో నిత్యవసర వస్తువులతో పాటు డబ్బులు,పత్తి, బియ్యం,బట్టలు పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో దమ్మన్నపేట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందించి అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఎలికట్టే నరసయ్య యాకమ్మ దంపతులకు ఒక క్వింటా ఇరవై ఐదు (125 కిలోలు) కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు, దుప్పట్లు ,బట్టలతో పాటు 5వేల రూపాయలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కష్ట కాలంలో ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచిన దమ్మన్నపేట కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# విద్యారంగాన్ని తుంగలో తొక్కుతున్న ప్రభుత్వం

**-నైపుణ్యానికి పెద్దపీట పేరుతో కార్పొరేట్ల అవసరాలను తీర్చే కుట్ర**
**-3.06 శాతం నిధులు విద్యారంగానికి సరిపోవు**
**పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్**

తరంగాలు/వరంగల్ టౌన్ :
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పర్వతగిరి మండల కమిటీ కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయాన్ని చేస్తుందని పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు విద్యార్థి లోకానికి తీవ్ర నిరాశ మిగిల్చాయనీ, యువతకు ఉపాధి, నైపుణ్యానికి పెద్ద పీట పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అవసరాలను తీర్చే మానవ వనరులను తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోంది, వృత్తి విద్యా కోర్సులను ప్రోత్సహించడం నూతన జాతీయ విద్యా విధానంలో భాగమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో దేశంలో 1000 ఐటీఐ లను అభివృద్ధి చేసి, కోర్సుల కంటెంట్ కార్పొరేట్ అవసరాలకు తగ్గట్టుగా మార్చి,



కార్పొరేట్ కంపెనీల సహకారంతో రానున్న ఐదు సంవత్సరాలలో 20 లక్షల మంది యువతను నైపుణ్యవంతులుగా చేసి ఉపాధి కల్పిస్తామని కేంద్రం చెబుతోందన్నారు. 3 శాతం వడ్డీతో ఉన్నత విద్యను అభ్యసించే వారికి 10 లక్షల రూపాయలు, లక్ష మంది విద్యార్థులకు ఇ-వోచర్లు అందించనున్నట్లు చెబుతున్న ప్రభుత్వం రుణాలకు అర్హత సాధించేందుకు నిర్దిష్టమైన ప్రమాణాలేంటో తెలుపాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించే వారికి వడ్డీలేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోటి మంది యువతకు 500 టాప్ మల్టీ నేషనల్ కంపెనీలలో ఇంటర్న్షిప్ లకు సిఎస్ఆర్ నిధుల నుండి 5000 నెలవారీ స్టైఫండ్ ఇస్తామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందని ఇది కార్పొరేట్ అవసరాలను తీర్చే మానవ వనరులను సమకూర్చే కుట్ర అన్నారు. ఉద్యోగాలే ఆర్థికాభివృద్ధికి పునాది అంటూనే ప్రభుత్వరంగలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ప్రైవేటును ప్రోత్సహించడం సరైంది కాదన్నారు. బడ్జెట్ కేంద్ర విశ్వవిద్యాలయాలు, ఐఐటీలు, కేంద్ర ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. బడ్జెట్ పూర్తిగా విద్యార్థులు, యువత భవిష్యత్తును కార్పొరేట్లకు తాకట్టు పెట్టే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్,రాజ్ కుమార్ వెంకటేష్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హాస్టల్ సమస్యలపై స్పందించిన కలెక్టర్

**-ఫలించిన ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితం**
**-ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎద్దు రాహుల్**



తరంగాలు/ వరంగల్ టౌన్ :
బుధవారం రోజు పర్వతగిరి మండలంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద సందర్శించి విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. అనంతరం



ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ మాట్లాడుతూ గత ఎనిమిది రోజుల కిందట భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకొని కలెక్టర్ కి జిరాక్స్ లతో సహా వివరించడం జరిగింది విద్యార్థులకు బాత్రూంలు సరిగా లేక కరెంటు వైర్లతో గోడలకు తాకి విద్యార్థులు కరెంట్ షాక్ కొడుతుందని వార్డెన్ కు చెప్పినప్పటికీ వార్డెన్ సుధాకర్ స్పందించకపోవడంతో కలెక్టర్ కి వివరించడంతో వెంటనే స్పందించి విద్యార్థులను సందర్శించి వారితో మాట్లాడి వాస్తవాలను తెలుసుకొని విద్యార్థులను వెంటనే మరొక భవనంలోకి తరలించాలని సూచించారు కావున భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కమిటీ తరఫున కలెక్టర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు



పాలకుర్తి తరంగాలు
మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో బుధవారం కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పసునూరి నవీన్ మాట్లాడుతూ బిఆర్ ఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భారతదేశమే గర్వించదగ్గ విధంగా ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడని తెలిపారు. హైదరాబాదును ఐటీ రంగంలో ప్రపంచానికి దిక్సూచిగా నిలిపడన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడిన కే టీ ఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అభిలాష్ చిత్రపటానికి మార్నేని రవీందర్ రావు నివాళి



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:
ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన మామిండ్ల తిరుపతి కుమారుడు అభిలాష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బుధవారం దశ దిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. దశ దిన కర్మ కార్యక్రమానికి టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్రావు హాజరై అభిలాష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు ఉన్నారు .

# కేటీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చల్లా



తరంగాలు/హైదారాబాద్:
మాజీ మంత్రి,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హైదారాబాద్ లో కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు
.

# బాధిత కుటుంబానికి పాస్టర్ ఫెలోషిప్ ఆర్థిక సహాయం



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట :
వర్ధన్నపేట మండలం బండౌతపురం గ్రామానికి చెందిన పాస్టర్ జన్ను సమూయేల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం పాస్టర్ ఫెలోషిప్ కీర్తిశేషులు సామ్యూల్ భార్య ప్రవళిక కు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ,కుటుంబ సభ్యులకు మనో ధైర్యం నింపి అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాస్టర్ జీవ వృక్షం, మాట్లాడుతూ జన్ను సమూయేల్ బండౌతపురం గ్రామంలో ఏసుప్రభు సేవ చేసి అనేకమందిని ప్రభువు రాజ్య స్థాపన కోసం నడిపించారన్నారు. దేవుని సేవపై మక్కువ పెంచుకొని ఏసుప్రభు మార్గంలో నడవాలని అనేకులకు దైవ వాక్యము అందించారని గుర్తు చేశారు. తాను ఎప్పటికీ మంచి చేసే విషయంలో ముందుండేవాడని తెలిపారు. ఏర్పాటుచేసిన జ్ఞాపకార్థ కూటికలో సమూయేల్ తో ఉన్న సంబంధాన్ని అందరూ గుర్తు చేసుకున్నారు. బాధ్యత కుటుంబానిధైర్యపరుస్తూ ప్రభు సేవలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రభాకర్, పాస్టర్ కుమార్ పాల్ పాస్టర్ శ్యాంసుందర్ రెడ్డి, పాస్టర్ పాస్టర్ రాజు పాల్ పాస్టర్ కే సుమన్ పాస్టర్ మల్లేశం,పాస్టర్ సీ మోహన్,పాస్టర్ భాస్కర్, పాస్టర్ ఎంపీ యాకూబ్, పాస్టర్ చందర్,తదితరులు ఉన్నారు.

# షాదీఖాన కట్టణీయ్యరా......?





**-"నిజాం చెరువు మత్తడి ఎత్తు అక్రమమా సక్రమమా"**
**-ఓ పత్రిక విలేఖరి తో పాటు కుట్ర చేస్తున్న వ్యక్తులు లేవరూ - ఆ అధికారులెవరూ.**

మహబూబాబాద్ తరంగాలు
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గల ముస్లింల పట్టాభూములలో ముస్లింల పేద అమ్మాయిల పెళ్ళిళ్ళ కొరకు ఉచితంగా ఇవ్వడానికి షాదీఖాన నిర్మాణం చేయాలనుకుంటూవుంటే, ఒక పక్క కొంత భూమి,లేదా డబ్బులు డిమాండ్ చేయడంతో ఇవ్వనందున, అవతలి వైపు ఉన్న భూములు మునిగి పోవాలని ఇప్పటికే అక్రమంగా ఎత్తుపెంచి మత్తడి పై మళ్ళీ నిన్న రాత్రిఇసుక బస్తాలు వేసి, బస్తాలు కనపడకుండా,వాటిపై గుర్రపు డెక్కతో కప్పి ఉంచారు. ఇలా చేయడం వల్ల నీరు ప్రవహించాక,అవతలివైపు భూములు మునిగితే,చెరువు శిఖం అంటూ బ్లాక్ మెయిల్ చేసి,డబ్బులు వసూలు చేయాలని,ఒక "విలేఖరి"తో పాటు కొందరి ఆలోచన.కానీ, ఇలా చేయడం వల్ల భవాని నగర్ తండా మునిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా భవాని నగర్ తండాలోని ప్రాథమిక పాఠశాల దగ్గర నీళ్లు నిలిచి,అందులో చదువుకుంటున్న చిన్నపిల్లలు తెలియకుండా ఆడుకుంటూ అటు వైపు వెళితే,మునిగిపోయే ప్రమాదం ఉంది.ఈ విషయమై మహబూబాబాద్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సమ్మిరెడ్డి గతంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇలా చేసిన వారిపై ఇరిగేషన్ శాఖ,పోలీసు శాఖలో ఫిర్యాదు చేసి,ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నాం.మహబూబాబాద్ పట్టణంలోని జూనియర్ కాలేజ్ గేటు ముందు,అలాగే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు ఉన్న కాలువ నుండి ప్రవహించి మురుగు నిరు సైతం నిజాం చెరువుకులోకి వెళ్లే కాలువను నిజాం చెరువు దగ్గర గత ఎండాకాలంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పూడ్చడం జరిగింది.దీనివల్ల నిజాం చెరువులోకి ప్రవేశించే నీళ్లు పోలీస్ క్వార్టర్స్ లో అలాగే భవాని నగర్ తండాలో ఉన్న ప్రాథమిక పాఠశాలదగ్గర నీళ్లు ఆగే పరిస్థితి ఉంది. ఇందువల్ల పాఠశాలలో చదువుకునే పిల్లలకు ప్రమాదం సంభవించే అవకాశం వుంది.ఆ కాలువలో నిల్వ ఉన్న పూడికను తక్షణం యుద్ధప్రాతిపదిక నతీయాలని, భారీ వర్షాలు వస్తే పెనుప్రమాదం సంభవించే అవకాశం ఉంది.ఈ విషయమై గతంలో కూడా చాలా సార్లు ఇరిగేషన్ శాఖ అధికారులకు పిర్యాదునప్పటికీ నిర్లక్ష్యంతో ఇంతవరకు ఆ కాలువ పూడిక తీయలేదు.దీనివల్ల చెరువు లోకి ప్రవహించే నీళ్లు అక్కడే నిలిచి,భవాని నగర్ తండా ప్రాథమిక పాఠశాల,పోలీస్ క్వార్టర్స్ వెనుక భాగం,అలాగే భవాని నగర్ తండా కొంత భాగం మునిగే ప్రమాదం ఉంది.ఇక్కడ ఎలాంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరిగిన ఈ కుట్ర దారులు,నిర్లక్ష్యం వహిస్తున్న "ఇరిగేషన్ శాఖ" వారు బాధ్యత వహించాల్సి ఉందని ఈ విషయమై జిల్లా కలెక్టర్ కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని అహ్మద్ ఖాన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ.తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ కోరుతున్నారు.

# మానవసేవే మాధవసేవ



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ పట్టణం బస్టాండ్ ఆవరణలో ఉన్న ప్రయాణికులకు, నిస్సహాయులకు, నిరాశ్రయులకు, వృద్ధులకు, 100 పులిహోర ప్యాకెట్లు అందించిన పూరె రాము దంపతులు, రాము మాట్లాడుతూ పేద ధనిక మధ్యతరగతి తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయం నిస్సహాయులకు అందించేందుకు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో రాము కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు పాల్గొన్నారు.




## చిరు మూవీల్లో ఇంద్ర ట్రెండ్ సెట్టర్

మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో గుర్తుండిపోయే చిత్రాలలో ముందుంటుంది ఇంద్ర సినిమా. అప్పటివరకు ఫ్యాక్షన్ సినిమాలకు సెట్ కావు.. మాస్ కామెడీ సినిమాలకే మాత్రమే సెట్ అవుతాయి అన్న నోళ్లని ఈ సినిమాతో మూయించాడు మెగాస్టార్. దర్శకుడు బి.గోపాల్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్వనీదత్ నిర్మించగా చిన్ని కృష్ణ కథను రాశాడు. 2002 జూలై 24న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. దాదాపు ఆ రోజుల్లోనే రూ.55 కోట్ల షేర్ వసూలు చేసింది. చిరంజీవి కెరీర్‌లో అప్పటి వరకు లేనంత కలెక్షన్స్ ఇంద్ర తీసుకుని వచ్చింది. ఇంద్ర విడుదలైన సమయంలో తెలుగు రాష్ట్రాల్లో ఒక పండగ వాతావరణం ఏర్పడింది. ఇక ఆ రోజుల్లోనే రూ.2000 బ్లాక్‌లో పెట్టి అభిమానులు ఈ సినిమా చూశారంటే ఎంత ఇంపాక్ట్ చేసిందో అర్థంచేసుకోవచ్చు. ముఖ్యంగా మూవీలో వచ్చే షౌకత్ అలీఖాన్, మొక్కే కదా అని పీకేస్తే అనే డైలాగ్స్ అభిమానులను ఉర్రుతలు ఊగించాయి. అయితే ఈ సినిమా విడుదలై నేటికి 22 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మేకర్స్ మెగా అభిమానులకు గుడ్ న్యూస్ తెలిపారు. ఈ సినిమాను మెగాస్టార్ బర్త్ డే కానుకగా ఆగష్టు 22న ఇంద్ర సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఇందులో సోనాలి బింద్రే, ఆర్తి అగర్వాల్ హీరోయిన్స్ గా నటించగా.. ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలో నటించాడు. వైజయంతి మూవీస్ బ్యానర్ పై అశ్వనీదత్ ఈ సినిమాను నిర్మించాడు.



## హరి హర వీరమల్లు'లో ఐటమ్ సాంగ్.. సీక్రెట్‌ను రివీల్ చేసిన అనసూయ

యాంకర్ నుంచి యాక్టర్ గా మారిన అనసూయ భరద్వాజ్ తనకంటూ ఒక గుర్తింపును సాధించుకుంది. ఈటీవీలో ప్రసారమయ్యే జబర్దస్త్ కామెడీ షోలో గ్లామరెస్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న ఈ భామ తర్వాత మంచి యాంకర్‌గా పేరు తెచ్చుకుంది. యాంకర్ నుంచి నటిగా మారిన అనసూయకు సోగ్గాడే చిన్ని నాయన సినిమాలో నాగార్జునతో కలిసి నటించే అవకాశం వచ్చింది. ఈ సినిమా హిట్ అవ్వడం తర్వాత క్షణంలో నటించడం ఆ తర్వతా అది కూడా హిట్ ఇలా వెంట వెంటనే జరిగాయి. ఆ తర్వాత అగ్ర దర్శకుడు సుకుమార్ దర్శకత్వం వహించిన రంగస్థలం సినిమాలో రంగమ్మత్త అనే పాత్రలో నటించి గుర్తింపు తెచ్చుకుంది అనసూయ. దీంతో అనసూయకు తిరుగులేకుండా పోయింది. ప్రస్తుతం పుష్ప సీక్వెల్‌లో నటిస్తుంది. తొలిపార్టులో మంగళం శ్రీను భార్యగా అద్భుతమైన పర్ఫార్మెన్స్ ఇచ్చింది. ఇక సీక్వెల్ లో ఈమె పాత్రకు మరింత స్కోప్ ఉండనుందని తెలుస్తుంది. అయితే ఇటీవల ఒక టీవి షోలో పాల్గోన్న అనసూయ ఒక క్రేజీ సీక్రెట్‌ను రివీల్ చేసింది. తాను పవన్ కళ్యాణ్‌తో కలిసి హరి హర వీరమల్లు సినిమాలో ఒక స్పెషల్ సాంగ్ చేశానని నాకు ఈ విషయాన్ని చెప్పుకోవడం చాలా గర్వంగా ఉంది అన్నారు అనసూయ. అంతకుముందు పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది చిత్రంలో ఐటమ్ సాంగ్ చేయమని ఆఫర్ వచ్చింది. కానీ నేను అప్పుడు నేను ప్రెగ్నెంట్ గా ఉండటం వలన చేయలేకపోయానూ. కానీ హరి హర వీరమల్లుతో ఆ కోరిక నేరవేరిందని తెలిపింది.

## ఎన్టీఆర్‌తో డ్యాన్స్ చేయడం అంటే ఇష్టం: జాన్వీ

బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ ఎన్టీఆర్‌పై ఆసక్తికర కామెంట్స్ చేశారు. హిందీలో ఆమె నటించిన 'ఉలజ్' చిత్ర ప్రమోషన్లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అమితాబ్ బచ్చన్, హృతిక్ రోషన్, విక్కీ కౌశల్ వీరిలో ఎవరితో డ్యాన్స్ చేయాలని ఉందని అడగ్గా.. తనకు ఎన్టీఆర్‌తో కలిసి డ్యాన్స్ చేయాలనుందని మనసులో మాట బయటపెట్టారు. ప్రస్తుతం ఆమె తారక్‌తో కలిసి 'దేవర'లో నటిస్తున్నాను. ఎన్టీఆర్‌తో కలిసి ఓ పాట షూటింగ్ పూర్తయింది. 'తారక్‌తో కలిసి ఓ పాటకు స్టెప్పులేశా. అతని డాన్స్ లో ఈజ్ బావుంది. ఎనర్జిటిక్ హీరో. అతని సపోర్ట్‌తో నేను కూడా అలవోకగా డాన్స్ చేశాను. అమ్మ మంచి డాన్సర్. నాకు కూడా డాన్స్ అంటే ఇష్టం. తారక్‌తో కలిసి స్టెప్పులేశాక మరింత ఉత్సాహం పెరిగింది. ఇప్పుడు రెండో పాట చిత్రీకరణ కోసం, ఆ సమయం ఎప్పుడొస్తుందా అని ఆతురతగా చూస్తున్నా' అని జాన్వీకపూర్ చెప్పారు. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ ఊరమాస్ అవతారంలో కనిపించనున్నారు. ఈ సినిమా కోసం ఆయన అభిమానులు, సినీ ప్రియులు ఎంతగా ఎ÷–జగైటింగ్‌గా ఎదురుచూస్తున్నారు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా కనిపించనుండగా.. కీలక పాత్రలో శ్రీకాంత్‌లో నటిస్తున్నారు. శివ కొరటాల రెండు పార్టులుగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగాన్ని సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ప



## జులై 27న రెడీగా ఉండండి.. దుల్కర్ సల్మాన్ నుంచి సర్‌ప్రైజ్..!

తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న మలయాళ హీరోల్లో ఒకరు దుల్కర్ సల్మాన్ ఇటీవలే నాగ్ అశ్విన్- ప్రభాస్ కాంబోలో వచ్చిన కల్కి 2898 ఏడీలో అతిథి పాత్రలో మెరిశాడు. తాజాగా ఈ స్టార్ హీరో కొత్త సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. దయా ఫేం పవన్ సాదినేనితో సినిమా చేయబోతున్నాడు దుల్కర్ సల్మాన్. దీనిపై ఇప్పటికే వార్తలు నెట్టింట హల్ చల్ చేస్తుండగా జులై 28న దుల్కర్ సల్మాన్ బర్త్ డే నేపథ్యంలో పవన్ సాదినేని హింట్ ఇచ్చి మూవీ లవర్స్, అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. ఎక్కువగా ఏం చెప్పకుండా జులై 27న భారీ ప్రకటన ఉండబోతుందంటూ ట్వీట్ చేశాడు పవన్ సాదినేని. ఇది ఖచ్చితంగా దుల్కర్ సల్మాన్ మూవీ వార్తేనని తెగ సంబురాలు చేసుకుంటున్నారు అభిమానులు. దుల్కర్ సల్మాన్ ప్రస్తుతం లక్కీ భాస్కర్ సినిమా షూటింగ్‌ను పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నాడు. ఈ చిత్రం ఆగస్టు 7న విడుదలకు రెడీ అవుతోంది. ఇంకేంటి మరి మరో మూడు రోజుల్లో దుల్కర్ సల్మాన్ బర్త్ డే గిఫ్ట్ ఏంటో క్లారిటీ వచ్చేస్తుందన్నమాట. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న లక్కీ భాస్కర్ చిత్రంలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో లాంఛ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ బ్యాంక్ ఉద్యోగిగా కనిపించబోతున్నాడు. అతడొక సాధారణ వ్యక్తి. సాధారణ భారతీయ మధ్యతరగతి వ్యక్తి.. నమ్మదగిన వ్యక్తి.. . ఒక సాధారణ బ్యాంక్ ఉద్యోగి ఖాతాలో ఇంత డబ్బా.. అంటూ సాగే డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. మధ్యతరగతి బ్యాంక్ ఉద్యోగి ఖాతాలోకి అంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందనేది సస్పెన్స్‌లో పెడుతూ కట్ చేసిన టీజర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com